ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 24, మే 2025 | 16 పేజీలు







# ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 23- ప్రభాతవార్త: ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని



16వ పేజీలో...

# వరస ఎన్‌కౌంటర్లతో ఉక్కిరిబిక్కిరి

**మావోయిస్టులపై కొనసాగుతున్న దాడులు**

**మూడు రోజుల్లో 32 మంది మృత్యువాత**

**జాగా ( గడ్చిరోలి) జిల్లా మహారాష్ట్రలో నలుగురు..**

**సుక్మా జిల్లాలో ఒకరు మృతి**

చర్ల, మే 23 ( ప్రభాతవార్త ) టార్గెట్ 2026 మార్చి 31 ని యుద్ద ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం. అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మద్య జరిగిన ఎదురు కాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రదాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావు లతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి. తాజాగా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పులలో ఒక మావోయిస్టు

2లో...
















# విద్యుత్‌షాక్‌తో కాడేద్లు మృతి

**-విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఎద్లు మృతిచెందాయని**

**-రైతుల ఆరోపణ**

**చిన్నగూడూరు,మే23,ప్రభాతవార్త:**



విద్యుత్‌ఘాతానికి గురై నాలుగు కాడేద్లు మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన ప్రకారం ఎల్లంపేట గ్రామ శివారు బోటితండాకు చెందిన రైతులు ధర్మసోత్ మోహన్, హాలి వెంకన్న, గుగులోతు శ్రీనుకు చెందిన ఎడ్లను ఉదయం మేతకు వదిలిపెట్టగా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో శుక్రవారం వెతుకున్న క్రమంలో ఉగ్గంపల్లి శివారు పొలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి విద్యుత్ తీగెలు తెగిపడి ఉన్నాయి. పశువులు మేత మెత మెస్తున్న క్రమంలో విద్యుత్ తీగెలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయని బాధితులు బోరున విలపించారు. విద్యుత్ అధికారులు కరెంట్ స్థంభానికి ఉన్న కాసారం తెగిపోయినా నిర్లక్ష్యంగా తీగలతో చుట్టడంతో గాలివర్షానికి తీగెలు కిందపడి పశువులు మృతిచెందాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన పశువుల విలువ సుమారు 3లక్షల వరకు ఉంటుందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ అధికారులు తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. చిన్నగూడూరు పశువైద్యాధికారి రామచంద్రం మాట్లాడుతూ విద్యుత్ సంస్థ నుండి ప్రతి పశువుకు రూ.40వేలు వస్తాయని పశువులను పంచనామా చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ పంపిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వీది కుక్కల స్వైర విహారం

**-భయాందోళనలో రోగులు**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రత కరువు**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మే23,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వీది కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు భయాందోళనకు గురవుతున్నారు. గాయాలపాలై ఆసుపత్రికి వచ్చి చికిత్స చేసుకుందామంటే ఆసుపత్రిలో ఉన్న కుక్కలు మళ్లీ గాయాల పాలు చేస్తాయోమోనని రోగులు బిక్కుబిక్కు మంటూ చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం 3గంటలకు పెషంట్ అత్యవసర చికిత్స కై ఆసుపత్రికి వెళ్లగా అక్కడ ఉన్న వీదికుక్కను చూసి భయాందోళన చెందారు. ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారని జిల్లా ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యంగా ఎందుకని భద్రతా సిబ్బంది ఎటుపోయారని ప్రజలు, రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక జబ్బుతో వస్తే మరోకటి జరిగేలా ఆసుపత్రిలో పరిస్థితి ఉందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఎంసి వార్డులో కుక్క కనిపించగా ఇదేంటని పెషంట్‌ల వెంట వచ్చిన వారు అడుగగా ఆసుపత్రి సిబ్బంది, ఇతర ఉద్యోగులు చూసిచూడనట్లు వ్యవరిస్తూ నిర్లక్ష్యంగా సమాదానం చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు చోరవచూపి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన భద్రత కల్పించాలని కోరుతున్నారు.

## సింగరేణి అధికారుల సంఘం అత్యవసర సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

సింగరేణి అధికారుల సంఘం ఆర్జీ 2, 3 ఏరియాల ప్రతినిధుల అత్యవసర సమావేశం ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా బిఐసి జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్ హాజరయ్యారు. పిఆర్‌సి చెల్లింపు, ఉచిత విద్యుత్, ఫీజురియంబర్స్‌మెంట్, ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చేస్తున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**-పట్టించుకోని అధికారులు**

**నరసింహుల పేట22.. ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో విద్యుత్ కరెంటు తీగలు ఇంటికి ఆనుకొని ప్రమాదం కరంగా ఉన్నప్పటికీ ఎన్నోసార్లు సంబంధిత ఇంటి యజమాని అధికారులకు విన్నపిచ్చుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో బాధితుడు తమ కుటుం బాలకు ఏమైనా ప్రమాదం జరిగితే అధికారుల బాధ్యత వహించాల్సి వస్తుం దని బాధితులు వాపోతున్నారు ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదం చోటు చేసు కోకుండా ఇంటి పై నుండి పోయిన విద్యుత్ స్తంభాన్ని మార్చి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని లేనిపక్షంలో అధికార నిరక్ష ్యంపై జిల్లా అధికా రులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని బాధితులు పేర్కొంటున్నారు.

## రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలు



**నరసింహులపేట23.. ప్రభాత వార్త:**

రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జయపురం మండల కేంద్రంలో ఆగ్రో సేవా కేంద్రం ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు 30 కేజీల ఒక బస్తాకు ధర 21 37 ఒక్క 30 కేజీలు బస్తా రెండున్నర ఎకరాలకు చల్లవచ్చని కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొచ్చి రైతు వేదిక కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ బాబు ఆగ్రోస్ నిర్వాకులు వేముల నరసింహారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు



**నెల్లికుదురు, మే 23, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో గల విత్తనాలు షాపు లను మండల వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీ లో పత్తి విత్తనాలు మరియు సీడ్ స్టాక్ రిజిస్టర్ లు మరియు బిల్లు బుక్స్ లను స్టాక్ సంబధించిన పిసిలను ఇన్వాయిస్‌లను వెరిఫై చేయడం జరిగింది ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, ఎస్ఐ రమేశ్ పాల్గొనడం జరిగింది .




# వరస ఎన్ కౌంటర్లతో ఉక్కిరిబిక్కిరి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక డిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందాడు. మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆద్వర్యంలో సి 60 కు చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమెటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాదీన పరుచుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.మృతిచెందిన వారిలో సన్ను మాస పుంగటి బమ్రాగఢ్ ఏరియా కమిటి మెంబర్ సురేష్ వద్దే వింజో కరుణ అనే ఇద్దరు మహిళలు మృతిచెందినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

# హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్**

**నర్సింహులపేట23.. ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారులకు రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరన్నర కావస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచలేదన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శుభ కార్యక్రమానికి హాజరై అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలకు ఇచ్చిన హామీలు పరిష్కార సాధన కోసం ప్రజాపోరాటకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మద్దిరాల వీరస్వామి మల్లారెడ్డి వేణు తొండరాములు అనిల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**-ఏఈ పాండు నాయక్**

**నర్సింహులపేట23.. ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామా ల్లో ప్రజలకు రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఎల్ల ప్పుడూ సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండాలని ఏ ఈ పాండు నాయక్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ అంతరాయం కలగకుండా ఓవర్ లోడ్ నియం త్రిస్తూ ప్రజలకు ఎలాంటి కరెంటు ఇబ్బం దులు తలెత్తకుండా నూతన నంగా 63 కె వి ఏ ట్రాన్స్ఫర్ ను మం డల కేంద్రంలో అమర్చడం జరిగిందని దీని ద్వారా మండల కేంద్రంలో విద్యుత్ సమస్య తీరు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైనిస్పెక్టర్ కిషన్ లైన్మెన్ చలమయ్య జేఎల్ఎం సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 17 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, మే 23- ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 17 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ జి. విజయ, కథనం ప్రకారం, ప్రజా ఇబ్బంది కలిగిస్తున్నారని ఒకరికి (1), ఎస్సై టి. రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ఇద్దరు (2) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు. అన్నపురెడ్డిపల్లి ఎస్.హెచ్. ఓ. సి. హెచ్. చంద్రిశేఖరరెడ్డి కథనం ప్రకారం ఆరుగురు (6) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మ్మద్య త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఎన్నమదు గురు(8) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

## అంబేడ్కర్ విగ్రహానికి గౌరవాదరణ కరువు..?

**- ఇడ్లీ బండ్లు, మోటార్ బైక్‌లు చెక్ పోస్టుతో అడ్డం దిడ్డం..**

**- పట్టించుకోని అధికారులు, నాయకులు...**

**కొణిజర్ల మే 23 ప్రభాతవార్త :**



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవం మరచి చేస్తున్న పనులకు నేడు ఆదరణ కరువైనట్లుంది. వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండల కేంద్రంలో గల బస్వాపురం రోడ్డు కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా గతంలో మంచి ప్రజాదరణ ఉండగా, ప్రస్తుతం కొణిజర్ల, చింతకానికి రోడ్డు విస్తరణ చేపట్టి పూర్తి చేయగా, ఆ కాస్త రోడ్డుకు ఆనుకోని అంబేద్కర్ ఉండడంకి తోడు బహుళ కాంప్లెక్స్ నిర్మించడంతో అంబెద్కర్ విగ్రహం రోడ్డులోనే ఉన్నట్లుఉండడమే కాక విగ్రహానికి ఆనుకోని ఇడ్లీ, బోండా టిఫిన్ బండ్లు పెట్టడం, తినడానికి వచ్చేవారు అంబెద్కర్ విగ్రహానికి ఆనుకోని, నిలబడి, కూర్చొని తినడమే కాక చుట్టూ మోటార్ బండ్లు పెట్టి, పోస్టర్లు అంటిస్తూ అసలు విగ్రహం ఉందో లేదో అనుకునేలా చేయడం గమనార్హం. కాగా అదే సెంటర్లో సుమారు గత నాలుగైదు రోజులుగా పోలీస్ వారు టెంటు వేసి చెక్ పోస్ట్ పెట్టగా, టెంటుకు కట్టిన తాళ్లు అంబెద్కర్ విగ్రహానికి చెరో వైపు కట్టడంతో పూర్తి విగ్రహాన్నే కట్టేసిమునిసినట్లుందని పలువురు ప్రజలు చర్చిస్తూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సరైన గౌరవ మర్యాదలు ఇవ్వవలసిన భాధ్యత భారత పౌరులమైన మనందరికీ ఉందని, అది మరచిన కొందరు చేస్తున్న పనులతో అంతటి మహానీయునికే ఆదరణ కరువయ్యేలా వ్యవహరించడమే కాక స్థానిక అధికారులు, నాయకులు పట్టించుకోక పోవడం బాధాకరమని తెలుపుతూ, ఇట్టి సమస్యపై స్థానిక అధికారులు, నాయకులు దృష్టి సారించి అంబేద్కర్ విగ్రహానికి పూర్తి స్థాయిలో రక్షణ వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు, ప్రజా స్వామిక వాదులు ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు ఉపాధి దూరం చేస్తున్న కేంద్రం

**- ఉపాధి కొత్త నిబంధనలతో ఆసక్తి చూపని కూలీలు**

**- కారేపల్లి వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు**

**కారేపల్లి మే 23 ప్రభాతవార్త:**



వామపక్షాల బలం, ఒత్తిడితో యూపీఏ1 ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మాణిక్యారం లో ఉపాధి పనులను వ్యకాస బృందం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి కొండెబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ ఈజీఎస్ పథకానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి, పేదలకు ఉపాధిని దూరం చేయాలనుస్తుందన్నారు. ఉపాధి పథకంలో కొలతల విధానం, రెండు పూటల పని, పని ప్రదేశంలో ఫోటో దించటం వంటి కొత్త నిబంధనలతో పనులపట్ల పేదలకు ఆసక్తి సన్నగిలుతుంది అన్నారు. గుట్టలపై పనిచేస్తున్న క్రమంలో రోజు కూలి రూ 7080 మాత్రమే పడుతుందని, అవి కూడా వారం వారం చెల్లించుటలేదన్నారు. పేదలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి కొలతలతో సంబంధం లేకుండా రూ.600ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మేట్లకు పారితోషికం, పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు, పారా గడ్డపలుగు, తట్టల, సౌకర్యం కల్పించకుండా కూలీల పట్ల వివక్షత కొనసాగుతుందని వారు. పని ప్రదేశానికి ఆటోచార్జీలు చెల్లించాలని చట్టం చెప్తున్నా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల కు వేతనాలు పెంచి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ పక్కా ఇండ్లు అర్హులైన అందరికీ ఇవ్వాలన్నారు. పేదల డిమాండ్లపై ఈ నెల 30న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ధర్నాకు సంబంధించి గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి సైదులు, డేగటి గోపాల్, పోతర్ల నాగేశ్వరరావు, వడ్డారి వీరబాబు, గోసుల పుల్లమ్మ, అనసూరి సరస్వతి, కుర్ర లక్ష్మి, రాజు, మోనిక, రమ్య, సాయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు

## 26న పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ ప్రారంభం

**- కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం**

**కామేపల్లి, మే 23 ప్రభాతవార్త :**



కామేపల్లి సొసైటీ కార్యాలయం లో ఈ నెల 26న ఉదయం 10 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం శుక్రవారం తెలిపారు. పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ రహదారి పనుల ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు

**కల్లూరు, మే 23, ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా మట్టా రాగమయి ఆదేశాల మేరకు కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలోఇంటి గ్రేటెడ్ స్కూల్ రహదారి పనులు ప్రారంభోత్సవం సందర్భంగా చెన్నూరు కాంగ్రెస్ నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కెవిర్, భాగం ప్రభాకర్, గోపాలరావు మోహనరావు, ఎమ్.శ్రీను, ఎమ్.వెంకటేశ్వరావు, జమాలయ, పి.వెంకటేష్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

**తల్లాడ, మే 23, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఓ వ్యక్తి విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్లు పోలీస్‌లు తెలిపారు. మల్లారంకు చెందిన కొమ్మగిరి బలరాం (40) కాలనీకు సమీపంలో విద్యుత్ ఎర్త్ వైర్ తాకి షాక్‌కు గురై మృతిచెందాడని భార్య సుశీల ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ జేవియర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

**- చికిత్స పొందుతున్న భార్య... పరారీలో భర్త**

**లక్ష్మీదేవిపల్లి, మే 23- ప్రభాతవార్త:**



వివాహేతర సంబంధం వారిని విడదీసింది. తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధంలో ఉన్నాడని తెలిసిన భార్య తన పుట్టింటికి వచ్చి ఉంటోంది... అయినా కానీ సదరు వ్యక్తి తన భార్యపై కక్షకట్టి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. భార్యపై భర్త మాధవ రావు పాశవిక దాడి చేసిన సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... భర్తకు అక్రమ సంబంధం ఉండటంతో భర్త నుండి వేరుగా వచ్చి కొత్తగూడెం లోని అశోక్ నగర్ ప్రాంతంలో తల్లి దగ్గర భార్య లావణ్య ఉంటుంది. గురువారం మధ్యాహ్నం కొత్తగూడెంలో ఉంటున్న లావణ్య ఇంటికి వచ్చిన మాధవరావు కత్తితో దాడి చేయగా అడ్డు వచ్చిన అత్తపై కూడా దాడికి దిగి అక్కడి నుంచి పారిపోయాడు. మడుగులో ఉన్న లావణ్యను చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు తరుపువారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పట్ట పగలే నగల షాపులో చోరీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే23 ః**



మణుగూరు పట్టణంలో పట్టపగలే సినీ ఫక్కీలో దొంగతనం చోటు చేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోగల శ్రీవారి జ్యూయలరీ షాపులోకి దొంగ ప్రవేశించి 13 తులాల బంగారం నగలను దొంగిలించుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీస్‌లు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణంలో ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మేడా ప్రసాద్‌లు ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యిన దృశ్యాలు పరిశీలించారు. దీనిపై షాపు యజమాని దేవత శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# భద్రాద్రి రామయ్య చిత్రాలు, విగ్రహాలను రూపొందించి వ్యాపారం నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు

## -దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి మూలవరుల చిత్రాలను, విగ్రహాలను దేవస్థానం అనుమతి లేకుండా రూపొందించి భక్తులను అప్పుదోవ పట్టిస్తూ అక్రమ వ్యాపారాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. భద్రాద్రి దేవస్థానం తరుపున ముద్రించినవిగా మాయమాటలు చెప్తూ ఇటీవల కొందరు వ్యాపారస్తులు దేశవిదేశాలలో అక్రమ ధనార్జనే ధ్యేయంగా విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై కాపీ రైట్ చట్టం కింద కేసులు నమోదు చేసి న్యాయస్థానాన్ని ఆశ్రయించి సివిల్/ క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు ఇటువంటి అక్రమ వ్యాపారాలు నిర్వహించిన వారు జూన్ 06, 2025 అనంతరం కొనసాగించినట్లు అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



శ్రీస్వామి వారి ఛాయ చిత్రాలను ముద్రించుటకు, విక్రయించుటకు ఆసక్తి కలిగిన వారు తప్పనిసరిగా దేవస్థానం అనుమతి తీసుకుని ఆమోద ముద్ర మంజూరు అయిన తరువాతనే విక్రయించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఆసక్తి కల వారు దేవస్థానం కార్యాలయ పనిదినాలలో సంప్రదించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా దేవస్థానం కీర్తి ప్రతిష్టతలకు భంగం వాటిల్లేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా అర్చకుడు అమరవాది కిషోర్ కృష్ణమాచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# విద్యాలయాలకు చెందిన బస్సుల ఫిట్నెస్‌పై అవగాహన

## -అవగాహన కల్పించిన ఎంవీఐ వెంకటపుల్లయ్య

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం కూనవరం రోడ్డు నందుగల మారుతి పారామెడికల్ కళాశాల నందు వేసవి సెలవులు ముగిసి మళ్లీ పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యాలయాల యాజమాన్యాలతో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో బస్సుల ఫిట్నెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ మరియు కాలేజీ బస్సులు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సులలో ప్రాథమిక చికిత్సల నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉండాలని, వాహనాలు ఫిట్నెస్ సరిగ్గా లేకపోయినా స్కూల్ మరియు కాలేజీల బస్సుల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ బస్సుల యొక్క డ్రైవర్లు కానీ, క్లీనర్లు కానీ సరియైన జాగ్రత్తలు పాటించకపోయినా వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాంటి బస్సులను ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సీజ్ చేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారుతి కళాశాల (భద్రాచలం) డా.ఎస్.ఎల్. కాంతారావు. ప్రగతి స్కూల్ (సారపాక) బ్రహ్మారెడ్డి మరియు మిగతా యాజమాన్యాలు బస్సుల డ్రైవర్లు మరియు క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో సాంకేతిక విద్య అందించిన వ్యక్తి పాల్రాజ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

వేమూరు మాజీ శాసనసభ్యులు, పాల్రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ పాల్రాజ్ వర్ధంతి కార్యక్రమం స్థానిక సెయింట్ పాల్స్ చర్చి నందు ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఆయన స్థాపించిన గుడ్ సమారిటన్ ఎవలాంజెలికల్ లూథరన్ సంఘం సభ్యులు ఆయన సమాధి వద్ద పూలతో అలంకరించి క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం సంఘ ప్రార్ధన మందిరంలో సంఘ అధ్యక్షులు రెవరెండ్ రాధ మంజరి అధ్యక్షతన సంస్మరణ కార్యక్రమం నిర్వించారు. ఈ కార్యక్రమంలో సంఘ పరిపాలన అధికారి అబ్రహం, పాల్రాజ్ విద్య సంస్థల చైర్మన్, పాల్రాజ్ కుమారుడు సోమరౌతు శ్రీనివాసరావు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సాంకేతిక విద్య అందించిన వ్యక్తి అని అన్నారు. మన్యంలో యేసు ప్రభువు వాక్యాన్ని నలుమూలల వ్యాప్తి చేయడంలో ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన నిర్దేశించిన దారిలో నడవడమే ఆయనకు నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తిమోతి, రమేష్,జోసెఫ్, రమేష్, పాస్టర్లు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీవారి ఆలయ పునర్నిర్మాణానికి పాకాల ఆర్ధిక సహకారం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ప్రముఖ ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ రూ. 1,01,116 లు విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ దంపతులను సన్మానించగా .. అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన చర్ల, వెంకటా పురం మండలానికి చెందిన వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శుక్రవారం తన కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. చర్ల మండలానికి చెందిన ఇర్పా ఆదిలక్ష్మికు రూ.36వేలు, వెంకటాపురం మండలానికి చెందిన బొగత సమతకు రూ.34వేలు, సీహెచ్ లక్ష్మీనర్సుకు రూ.17,500లు, కొర్స నందినికు రూ.15వేలు, కే.సుదన్యకు రూ.15వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సాపురం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి ఉన్న వారికి న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం డిప్యూటీ డీహెచ్అండ్‌హెచ్‌వో డాక్టర్ చైతన్య చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి గ్రస్తులతో చైతన్య మాట్లాడుతూ... మందులు క్రమంగా వాడుతున్నారా,నిక్షయ పోషణ యోజన పథకం కింద డబ్బులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధి గ్రాస్తులతో సమీపంగా నివసిస్తున్న వారు క్షయ వ్యాధిని గుర్తించే చర్మ పరీక్ష పరీక్ష చేయించుకొని, అవసరమైతే ముందు జాగ్రత్తగా టీబీ నివారణ మందులు వాడవలసిందిగా సూచించారు.అనంతరం పీహెచ్సిని తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ సూపెర్వైసోర్ వెంకటేశ్వర రావు,టీబీ ట్రీట్మెంట్ సూపెర్వైసోర్ ప్రసాద్, పీపీఎం సోమయ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాడి కామరాజు ఇలవేల్పుల జాతరలో పాల్గొన్న పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని అడవి రామవరం గ్రామంలో జరుగుతున్న గాడి కామరాజు ఇలవేల్పుల జాతరలో రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జాతర ప్రాంగణం వద్దకు చేరుకున్న పొదెం వీరయ్యకు జాతర నిర్వహకులు సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించారు. వారి జీవన శైలిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. గిరిజనుల అభివృద్ధి, సాంస్కృతిక సంపదకు రక్షణ, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. ప్రజలతో మమేకమై వారిసంక్షేమం కోసం నిరంతరంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**- ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 23- ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.ఇందులో భాగంగానే ఈ రోజు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుంటలో ఉండే 12 మంది యువకులకు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించిన ఐఎన్‌టీయూసీ నేతలు

**రుద్రంపూర్, మే 23- ప్రభాతవార్త:**



సింగరేణి కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలో ఉన్న రామవరం గణేష్ చమన్ పార్క్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి పార్క్ లో జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను పర్యవేక్షించడం జరిగింది, వాకర్స్ కు స్పోర్ట్స్ మెన్ లకు ఉపయోగకరమైన వాలీబాల్ కోర్టు, షటిల్ కోర్టు, ఓపెన్ జిమ్, లకు కావలసిన లైటింగ్ మరియు, ఫోటోషూ ట్ కు కావలసిన విధంగా పార్కులను ఏర్పాటు చేయాలని, వారి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, శనగరపు కుమార్, పోశం శ్రీనివాస్, కాల్వల శ్రీనివాస్, భాను కమల్,రామాచారి, రాధాకృష్ణ, రవీందర్, రెడ్డి, ఏమర్సన్, శ్రీనివాస్, వాల్సన్, ఏడుకొండలు, స్పోర్ట్స్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం

**- ఐటీడీఏ పీవో రాహుల్**

**కొత్తగూడెం, మే 23- ప్రభాతవార్త:**



ఐటీడీఏ పరిధిలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడానికి పీఎం జన్మన్ పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి సంబంధిత ఎంపీడీవోలు ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దమ్మపేట అశ్వరావుపేట మండలాలలోని ఎంపీడీవోలు మరియు కొండరెడ్ల గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు ఇస్తూ బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటూ కొండ కోనల్లో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం ద్వారా నివాస గృహాలు నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు కోరినందున సంబంధిత ఎంపీడీవోలు మరియు పంచాయతీ సెక్రటరీలు అశ్వరావుపేట మండలంలో ఏడు కొండ రెడ్ల గిరిజన గ్రామాల హేబిటేషన్లు మరియు దమ్మపేట మండలంలో పూసుకుంట గ్రామంలోని కొండరెడ్ల గిరిజన కుటుంబాలను ఇంటింటికి తిరిగి మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని, కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని అర్హులైన ప్రతి ఒక్కరిని మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ చేసి అందరికీ పిఎం జన్మన్ పథకం ద్వారా నివాస గృహాలు అందే విధంగా సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని, శనివారం నుండి మొబైల్ యాప్ ద్వారా సర్వే కార్యక్రమం ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వరావుపేట మరియు దమ్మపేట ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి లారీలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి**

**- లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించిన డీఎస్పీ రెహమాన్**

**కొత్తగూడెం క్రైం, మే 23- ప్రభాతవార్త:**



మద్యం సేవించి లారీలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలికొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 ఇంక్లైన్ లారీ యూనియన్ ఆఫీసులో లారీ డ్రైవర్లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్వివరించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 ఇంక్లైన్ లారీ యూనియన్ ఆఫీస్ ప్రాంగణంలో అక్కడ ఉన్న లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడపకూడదని తెలిపారు. నిద్రలేమితో వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ వాహనాల ఇంజన్లు, టైర్లు చెక్ చేసుకోవాలని తెలిపారు. సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులను, వాహనాలను చట్ట ప్రకారం కోర్టుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,2టౌన్ ఎస్సై కిషోర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జిల్లా విద్యాభివృద్ధిలో గౌఖిఖి కలెక్టర్ కృషి అనిర్వచనీయం

**కొత్తగూడెం టౌన్, మే 23- ప్రభాతవార్త:**



భద్రాద్రి జిల్లా విద్యారంగంలో తనదైన శైలిలో వినూత్న పథకాలను పరిచయం చేస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు కృతజ్ఞతగా తాను రచించిన ఆదర్శప్రాయులు అనే పుస్తకాన్నీ, 1932లో రాజమండ్రిలో స్థాపించబడి ఆనాడు మహాత్మా గాంధీ గారు దర్శించిన రత్నం అండ్ కంపెనీ తయారుచేసిన ప్రత్యేక సాంప్రదాయ సిరా పెన్నును కలెక్టర్‌కు శుక్రవారం కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభుదయాల్ అందజేశారు. అందరు ప్రాథమిక విద్యార్థులకు ప్రత్యేక నోట్సులు, ప్రత్యేక వేసవి తరగతులు, పాఠశాలలో ఉపయోగకర మొక్కల పెంపకం, వర్షపు నీటి సంరక్షణకై ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంతల నిర్మాణం,ఆయా పాఠశాలలో చదువుతున్న బీద విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహాలు, రుద్రంపూర్ ప్రభుత్వ్వ లో ప్రథమ ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు పూర్తి స్టడీ మెటీరియల్ అందేలా కృషి చేశారు, అన్ని పాఠశాలలకు క్రీడా సామాగ్రి ఏర్పాటు , ఇలా పలు వినూత్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను పాఠశాలల్లో ప్రవేశపెట్టి, జిల్లా విద్యాభివృద్ధికి కృషి చేయడం మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపును జిల్లా కలెక్టర్ సాధించారు.

# బస్తీ దవాఖానను, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**కొత్తగూడెం టౌన్, మే 23- ప్రభాతవార్త:**



బస్తీ దవాఖానను, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ తనిఖీ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల చిట్టీ రామవరం, బస్తీ దవాఖానను, పాత కొత్తగూడెం ఆరోగ్య కేంద్రాని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు వీశి సేవలు ఎలా అందుతున్నాయో ప్రజలను అడిగితెలుసుకున్నారు ఎమర్జెన్సీ మందుల నిర్వహణ, ఓపీ నిర్వహణ, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణి చేయడం, రక్త పరీక్ష నమూనాలు సేకరించడం చేయాలని అత్యవసరమైన మందులు అన్ని వేళలు అందుబాటులో ఉంచుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహించాలని, సిబ్బంది పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని తెలియచేసారు అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత కొత్తగూడెంను సందర్శించారు డాక్టర్ రాకేష్ ను ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉంచుకోవాలని, జ్వరం కేసులు, వాంతులు విరోచనాలు కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచి, వడదెబ్బ పై ప్రజలు ఆరోగ్య విద్యా బోధన చేయాలని, వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, డాక్టర్ అజయ్, పాయం శ్రీనివాస్, రాంప్రసాద్ హెచ్ఈవో పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలు కూల్చేసిన ఫారెస్ట్ అధికారులు...

**లక్ష్మీదేవిపల్లి, మే 23- ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతు వాగు మోకాళ్ళ గుంపు సమీపంలోని అక్రమ నిర్మాణాలను ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఆదేశాలతో శుక్రవారం ఫారెస్ట్ సిబ్బంది కూల్చేశారు. ఇదే ప్రాంతంలో ఇటీవల రెండోసారి అక్రమ నిర్మాణాలు అధికారులు కూల్చేశారు. గతంలో అధికారులు నోటీసు ఇచ్చిన సంబంధిత నిర్మాణదారులు నోటీసులను సైతం లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు. సర్వేనెంబర్ 17 ఫారెస్ట్ పరిధిలో ఉండడం. కొందరు ఇక్కడ భూములను కొనుగోలు చేసి నిర్మాణాలు చేస్తున్నారు. ఓవైపు ఫారెస్ట్ అధికారులు అటవీ భూమికి సంబంధించిన స్థలాల్లో మీరెట్లా ఇల్ల నిర్మాణాలు చేస్తారని కూల్ చేస్తున్నారు. ఫారెస్ట్ పరిధిలో ఉన్న భూముల్లో ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో కోటేశ్వరరావు తెలిపారు. ఫారెస్టు భూముల్లో స్తలాలు కొనుక్కొని అనవసరంగా నష్టపోవద్దని



సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో శ్రీనివాస్, డీఆర్వో వెంకటేశ్వరరావు, బీట్ ఆఫీసర్ భావ్‌సింగ్, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణవేని ర్యాంకర్‌ని అభినందించిన మంత్రి పొంగులేటి

**లక్ష్మీదేవిపల్లి, మే 23- ప్రభాతవార్త:**

ఏప్రిల్ నెలలో వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కొత్తగూడెం కృష్ణవేని జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థిని హాసిని వెయ్యి మార్కులకు గాను 996 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ర్యాంకర్‌ను అభినందిస్తూ ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉండాలని, జీవితంలో పై స్థాయిలో ఉండేటట్లు కృషి చేసి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగునంగా మలుచుకోవాలిన ఆకాంక్షిస్తూ ఆ విద్యార్థినిని తీర్చిదిద్దిన అధ్యాపకులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు పంపిణీ

**అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో, భీమునిగూడెం పెద్దిరెడ్డిగూడెం గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఇళ్ల పట్టాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులు ఇళ్ల కల నెరవేరుతుంది అని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ నిర్మాణ అమలను వేగంగా అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహాలక్ష్మి తహశీల్దర్ పుల్లారావు పంచాయితీ కార్యదర్శి షేక్ పాషా మండల అధ్యక్షులు వనమా గాంధీ, పర్స వెంకట్, మండల కాంగ్రెస్



పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, మైనారిటీ నాయకులు సయ్యద్ అహ్మద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాసుబుక్‌తో సంబంధం లేకుండా పచ్చిరొట్ట విత్తనాలు అందించాలి

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ సిపిఎం మండల కన్వీనర్ పెద్దిని వేణు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో గల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారులను కలిసి రైతుల పక్షాన మెమోరాండాన్ని అందజేసినారు సందర్భంగా పెద్దిని వేణు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతుంది. మాగాని, మెరక పంటలు పండించే రైతాంగం మండల వ్యాప్తంగా ఉన్నారని, జిలుగులు, పిల్లి పెసర్లు రైతులతో పాటు, కౌలు రైతులు పాస్ బుక్ తో సంబంధం లేకుండా ఇవ్వాలని, అదేవిధంగా విత్తనాలు ఎరువులు కంపెనీల షాపులపై నిత్యం పరిశీలించాలని. షాపు షాపుకి విత్తనాలు ధరలు వేరువేరు విధంగా ఉంటున్నాయని గత ఐదు సంవత్సరాల నుంచి రైతాంగానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, వర్షం, పంటకు మద్దతు ధర



రావడంలేదని, దీనికి తోడు నకిలీ విత్తనాలు ఎక్కువగా వస్తున్నాయని వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు. విప్పర్ల . పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు. వెంకటాచారి, రాయి. రాజా, ఎస్కె నాగుల్ మీరా, అయ్యన్నపాలెం పార్టీ శాఖ కార్యదర్శి చల్లపల్లి. రాజా, ఎస్కె. అబ్దుర్ రెహమాన్ పాల్గొన్నారు.

# కాకతీయ టయోటా షోరూం ప్రారంభోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చుంచుపల్లి, మే 23- ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలోని జాతీయ రహదారిలో రాయల్‌ఓక్ ఫర్నిచర్ షోరూమ్ ప్రక్కన విద్యానగర్ కాలనీ నందునూతన కాకతీయ టయోటా కార్ షోరూంను ఏర్పాటు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఘనంగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టయోటా కంపెనీ వారు నూతన టెక్నాలజీతో రకరకాల కార్లు తయారు చేసి కొత్తగూడెం పాల్వంచ పట్టణ ప్రజలకు ఈ నూతన షోరూమ్ ద్వారా పేద మధ్య తరగతి వారికి అతితక్కువ ధరలకు అందించాలని దృక్పథతోజిల్లా కేంద్రంలో షోర్నూ జిల్లా కేంద్రంలో షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలు వారికి నచ్చిన కార్లను



వినియోగించుకోవాలని తెలియజేశారు. ఏ కారునైనా వివిధ ఫైనాన్స్ సంస్థల ద్వారా ఈ ఎం ఐ పద్ధతిలో కొనుగోలు చేసుకోవచ్చును మరియు తక్షణమే ఎక్చేంజ్ సౌకర్యం కూడా కలదు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది మరియు కష్టమర్లు వివిధ ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు కొత్తగూడెం పట్టణ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




# వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజలకు శుద్ధ జలం అందించాలి...

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**




**పాల్వంచ టౌన్, మే 23- ప్రభాతవార్త:**

వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధ జలం అందించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన కామాక్షి ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను కొత్వాల ప్రారంభించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నీటి పరిశుభ్రత వలన రోగాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యజమాని ముదిగొండ సాంబశివరావు, పలువురు రజక సంఘం నాయకులు, గోవిందరావు కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, ఎస్ కే చాంద్ పాషా, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

**- రాపాక రమేష్**



**పాల్వంచ టౌన్, మే 23- ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వికలాంగుల కాలనిలో జరిగిన పట్టణ సమావేశంలో అయన మాట్లాడారు. ఈసందర్భంగా నూతన పాల్వంచ పట్టణ కమిటీని ఆయన ప్రకటించారు. పట్టణ కమిటీ లో ఉపాధ్యక్షులుగా తోకల నర్సుదాసు, మత్తబోయినమహేష్, కేతినేని సావిత్రి, తాటికొండ కళ్యాణ్ ప్రధాన కార్యదర్శులు చామకూరి సాయి వంశీ, కల్లోజు నాగరాజు, కార్యదర్శులు బట్టు వీరన్న, రామిశెట్టి రాజేశ్వరి, గడ్డం కావ్య, మార్గంపూడి సుభాష్, కోశాధికారి గణదాల చంద్రశేఖర్‌తో పాటు 35 మందితో కూడిన కార్యవర్గ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# ఎర్రుపాలెం మండలంలో శుభ కార్యక్రమాలకు హాజరైన పొంగులేటి





ఎర్రుపాలెం ప్రభాతవార్త మే 23:

ఎర్రుపాలెం, తెలంగాణా రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎర్రుపాలెం మండలం లోని పలు శుభకార్యాలకు విచ్చేసిన సందర్భంగా మీనవోలు గ్రామం లో వద్ద మొదటి సారిగా మంత్రి హోదాలో మండలానికి విచ్చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎర్రుపాలెం టౌన్ లో జరిగే అయిలూరి బాల్ రెడ్డి శివ కుమారి దంపతుల కుమారుడు అజయ్ కుమార్ రెడ్డి, నవ్య వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహూకరించారు. అనంతరం జమలాపురం రెడ్డి కళ్యాణ మండపం లో యర్రం రెడ్డి నాగేశ్వర రెడ్డి శివకుమారి దంపతుల కుమారుడు శివ రామ్ రెడ్డి, నవ్యా రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహూకరించారు. అదే గ్రామ వాసి ముల్లంగి గాబ్రియేల్ ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ జరగగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కాపర్తి శ్రీనివాసా చారి ఇటీవల బైపాస్ సర్జరీ జరగటం తో ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, కోట రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, సొసైటీ చైర్మన్ మూల్పూరి. శ్రీనివాసరావు, కడియం శ్రీనివాసరావు, పంబి శివ, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, జి. బాబురావు, వేమిరెడ్డి త్రివేణి, దేవరకొండ రాజీవ్ గాంధీ, రాజు, నన్నపనేని రామారావు, అంకశాల శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటనారాయణ, మొగిలి అప్పారావు, మురళి, పురుషోత్తమ రాజు, బుర్ర నారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు, జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

## - పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు






బోనకల్, ప్రభాతవార్త :

పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాదరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బోనకల్ మండలం జానకిపురం, మధిర క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను సందర్శించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24/7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు, నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు, కార్యకర్తలు వాహనాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తెలంగాణ రాష్ట్రంలో చేయాలి

## - బొంతు రాంబాబు



బోనకల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గుద్దూరు వెంకటనరసయ్య అధ్యక్షతన గ్రామ రైతు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో బొంతు రాంబాబు మాట్లాడుతూ 2011 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు లైసెన్స్ డు సాగు దారుల చట్టం తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి తెలంగాణ రాష్ట్రం లో ఆ చట్టం అమలు చేయకపోవడం వల్ల కౌలు రైతులు ప్రభుత్వం నుంచి, బ్యాంకులు నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం పొందటం లేదన్నారు. దీనివలన కౌలు రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పైగా పంట అమ్ముకంలో కూడా భూ యజమానులు పై ఆధారపడి విక్రయం చేస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భూ యజమానులు తోపాటు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని వాగ్దానం చేసి నేడు అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం కౌలు రైతులు సేద్యంలో ఉన్న సందర్భంలో కౌలు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయకుండా రైతులు సమస్యలు పరిష్కారం కావు అన్నారు. కేరళ తరహాలో గ్రామ పంచాయతీ లోనే భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులను నమోదు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు ఆధారంగా కౌలు రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, బ్యాంకు రుణం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీ సచివాలయం ఆధ్వర్యంలో పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తోపుడు బండ్లు పైన పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, బజ్జి బోండాలు అమ్మే వారికి బ్యాంకులో ముద్రా రుణాలు ఇస్తున్నాయి అన్నారు. కానీ సంవత్సరం కాలం సాగు చేసి పంటలు పండించే కౌలు రైతులకు బ్యాంకు గడప తొక్కే అవకాశం లేని దుస్థితి కౌలు, పేద రైతులు ఎదుర్కొంటున్నారని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా కేరళ కౌలు రైతుల చట్టం ఆదర్శంగా ఉందని ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తీసుకురావాలని కోరారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్ళూరు రమేష్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్ గుద్దూరి ఉమ, మాజీ ఎంపిటిసి పత్తి రాధాకృష్ణ, తూళ్ళూరు వెంకటేశ్వరరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, మందా వెంకటేశ్వరరావు, నల్లమోతు సురేష్, గుద్దూరి నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు గ్రామ కమిటీ అధ్యక్షులుగా మందా వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా తళ్ళూరు వెంకటేశ్వరరావు తోపాటు మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.




# పోరాటాల ద్వారానే ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయి: గుగులోతు

బోనకల్, ప్రభాతవార్త :



టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని గత ఉద్యమ చరిత్ర కూడా అదే తెలియజేస్తుందని జేఏసీ ఇచ్చే పోరాట కార్యక్రమాలలో ఉపాధ్యాయ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ బిల్లులు అన్నిటిని క్లియర్ చేయాలని అదేవిధంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని ,డీఎస్సీ 2024 ఉపాధ్యాయులకు నియామక తేదీని అక్టోబర్ 10 గా పరిగణించాలని, డిఎస్సీ 2008 టీచర్లకు జీతాలు ఇవ్వాలని వారిని విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న డీ ఏ లను విడుదల చేయాలని పిఆర్సి మీ వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం మరియు విద్యార్థుల నమోదు పెంపుదలకై ప్రత్యేక ఉపాధ్యాయుడు కృషి చేయాలని సమాజం కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. గురుకుల పాఠశాలల సమయసారణిని మార్చాలి, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు చిన్న రంగారావు ఉపాధ్యక్షులు పి .గోపాలరావు కోశాధికారి జె. కోటయ్య మండల కార్యదర్శులు పి. నరసింహారావు, కే. సురేష్, ఉయ్యాల. రామారావు, యం. నిర్మల కే. పద్మావతి ఎం. నరేంద్ర సింహం, యు. గంగాభవాని, యం. లవకుశ, కె. పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ పోరుబాటలో భాగస్వాములు కావాలి: పిఆర్‌టియు

బోనకల్, ప్రభాతవార్త :

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని రావినూతల పాఠశాలలో శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు పెంచడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల తో పాటు సమాజంతో మమేకమైనప్పుడే అనుకున్న ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. తొందరలోనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు ఉంటాయన్నారు. మెరుగైన పిఆర్సి పెండింగ్ డిఎల సాధన కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్టియు జిల్లా మండల నాయకులు రత్నకుమార్, రెబ్బ శ్రీనివాసరావు, మోతుకూరి మధు, కొమ్ము శ్రీనివాసరావు, సిహెచ్ రవికుమార్, కనకంచి రామ్మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, తిరునగిరి స్వామి, గుడిమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రహదారి కబ్జా....?

**-ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆక్రమించుకున్న ప్రబుద్ధుడు**
**-నేను దారి ఇచ్చేది లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్న దుస్థితి**
**-పలుకుబడితో రైతులను నాన్న ఇబ్బందులు గురిచేస్తున్న వైనం**
**-మా భూములకు దారిప్పించాలంటూ రైతులు విజ్ఞప్తి**
**-పట్టించుకోని సంబంధిత అధికారులు**

**చింతకాని, ప్రభాత వార్త, మే 23:**



యాభై ఏళ్ల నుంచి ఉన్న ప్రభుత్వ డొంకలను (రహదారి) ఆక్రమించుకొని యమ దర్జాగా అనుభవిన్నా... ఇది నా భూమి నేను దారి కింద మీకు ఇచ్చేది లేదంటూ రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తూ ..అలా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న ఓ ప్రబుద్ధుడిపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి మండల పరిధిలోని లచ్చగూడెం లో దాపరించింది ...

వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన కొందరు రైతులకు కోదుమూరు రెవెన్యూ పరిధిలో 334,335 సర్వే నెంబర్లలో ప్రభుత్వ డొంక రహదారి ఉన్నది.. ఇదే ప్రభుత్వ రహదారిని ఇదే లచ్చగూడెం గ్రామానికి చెందిన ఓ బడా నాయకుడు ఆక్రమించుకొని దానిలోని పండ్ల తోటలను





వేయడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఆ బడ నాయకూడు అంతటి తో ఆగకుండా నా భూమిలో నుంచి నేను మీకు దారి ఇచ్చేది లేదు ..ఇది నా భూమి అంటూ ఉపాధి హామీ పథకంలో రహదారి పోస్తున్న కూలీలను అడ్డుకొని దారిపోయనియకుండా అడ్డుప డటం జరిగిందన్నారు వారు.

మా పోలలకు పోయేందుకు ప్రభుత్వ దారి మాకు ఇప్పించాలని సంబంధిత బాధిత రైతులు అడుగుతుంటే మీకు రహదారి ఇచ్చేది లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరిస్తు ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు తెలిపారు. ఆ దారిగుండా సుమారు 70 ఎకరాల సాగుభూమి ఉందని అనేక మంది రైతులు ఈ దారికుండనే వెళుతున్నారని వర్షాకాలంలో పండించిన పంట ఇంటికి రావాలంటే నాన ఆవస్తలు పడవలసిన దుస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా రైతులు గోడు ఆలకించి మా భూములకు పోయేందుకు ప్రభుత్వ రహదారిని ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**-పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటాం**

**-తాసిల్దార్ కూరపాటి అనంతరాజు**

కొదుమూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 334,335 నెంబర్లలో ఉన్న ప్రభుత్వ రహదారిని ఓ బడా నాయకుడు ఆక్రమించుకున్నాడనే విషయంపై తాసిల్దార్ కూరపాటి అనంతరాజును "వార్త" వివరణ కోరగా ఈ సర్వే నెంబర్లలో రెవెన్యూ నక్ష ప్రకారం పూర్తిస్థాయిలో విచారించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు..



# దండం పెడతాం గుంటలు పూడ్చండి

**-వాహనదారులకు ఇబ్బందిగా ఉంది**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండల ప్రజలు సమ్మస్యలను పరిష్కరించాలని కొందరు గ్రామస్తులు దండం పెడతాం మహాప్రభువు అంటూ వేడుకుంటున్న పట్టించుకోవడం లేదు అంటూ గ్రామస్తులు నిరసనబాట పట్టారు మొన్న వెంకట్యా తండా. ఇప్పుడు పోకల గూడెం .గ్రామస్తులు కొన్ని నెలల తరబడి తమ గ్రామంలో ఉన్న సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు ఎందరనో వేడుకున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు అంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జూలూరుపాడు వెళ్లే రోడ్డు నుండి గ్రామంలోనికి వెళ్లే రోడ్డు లో గుంటలు పడి డ్రైనేజీలో నీరుతో పాటు వర్షపు నీరు రోడ్డుపై చేరడంతో అటు గా వెళ్లే వాహనదారులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పంచాయితీ అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు పలుమార్లు చెప్పిన ఎలాంటి స్పందన రాకపోవడంతో గ్రామస్తులు పలువురు రోడ్ ఎక్కి దండం పెడతాం మా ఊరి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. కనీసం పంచాయితీ అధికారులైన స్పందించి గుంటలు పూడచ్చాలని కోరినారు.





**-దండం పెడతాం సమస్యను పరిష్కరించండి**

**గ్రామస్తుడు ఈర్య నాయక్**

గ్రామాల్లోనికి వెళ్లే రోడ్డులో గుంతల బడి డ్రైనేజ్ నీరు రోడ్డుపై చేరి దుర్వాసన వెదజల్లుతూ వాహనాలు గ్రామస్తులకు వెళ్లే అందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు పంచాయతీ సెక్రెటరీ , జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జారీ ఆదినారాయణకి దండం పెట్టి చెప్తున్నా మా సమస్యను పరిష్కరించండి అంటూ ఈర్య నాయక్ వేడుకున్నాడు వర్షాలు మొదల అవుతే ఇంకా ఇబ్బందికరంగా మారు నుంది. జిల్లా కలెక్టర్ అయిన స్పందించి పంచాయతీ అధికారులతో తాత్కాలిక కంగానైనా గుంటలు పూడ్చలని వేడుకున్నాడు.

# అంబేడ్కర్ విగ్రహానికి గౌరవాదరణ కరువు...?

**-ఇడ్లీ బండ్లు,మోటార్ బైక్ లు చెక్ పోస్టుతో అడ్డం దిడ్డం**
**-పట్టించుకోని అధికారులు, నాయకులు**

**కొణిజర్ల, మే 23, ప్రభాత వార్త :**

ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవం మరచి చేస్తున్న పనులకు నేడు ఆదరణ కరువైనట్లుంది.వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండల కేంద్రంలో గల బస్వాపురం రోడ్డు కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా గతంలో మంచి ప్రజాదరణ ఉండగా, ప్రస్తుతం కొణిజర్ల, చింతకానికి రోడ్డు విస్తరణ చేపట్టి పూర్తి చేయగా, ఆ కాస్త రోడ్డుకు ఆనుకోని అంబేద్కర్ ఉండడంకి తోడు బహుళ కాంప్లెక్స్ నిర్మించడంతో అంబెద్కర్ విగ్రహం రోడ్డులోనే ఉన్నట్లుఉండడమే కాక విగ్రహానికి ఆనుకోని ఇడ్లీ, బోండా టిఫిన్ బండ్లు పెట్టడం, తినడానికి వచ్చేవారు అంబెద్కర్ విగ్రహనికి ఆనుకోని, నిలబడి, కూర్చొని తినడమే కాక చుట్టూ మోటార్ బండ్లు పెట్టి, పోస్టర్లు అంటిస్తూ అసలు విగ్రహం ఉందో లేదో అనుకునేలా చేయడం గమనార్హం. కాగా అదే సెంటర్లో సుమారు గత నాలుగైదు రోజులుగా పోలీస్ వారు టెంటు వేసి చెక్ పోస్ట్ పెట్టగా, టెంటుకు కట్టిన తాళ్లు అంబెద్కర్ విగ్రహానికి చెరో వైపు కట్టడంతో పూర్తి విగ్రహాన్నే కట్టేసి మునినట్లుందని పలువురు ప్రజలు చర్చిస్తూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సరైన గౌరవ మర్యాదలు ఇవ్వవలసిన భాద్యత భారత పౌరులమైన మనందరికీ ఉందని, అది మరచిన కొందరు చేస్తున్న పనులతో అంతటి మహానీయునికే ఆదరణ కరువయ్యేలా వ్యవహరించడమే కాక స్థానిక అధికారులు, నాయకులు పట్టించుకోక పోవడం బాధాకరమని తెలుపుతూ, ఇట్టి సమస్యపై స్థానిక అధికారులు, నాయకులు ద్రుష్టి సారించి అంబేద్కర్ విగ్రహానికి పూర్తి స్థాయిలో రక్షణ వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు, ప్రజా స్వామిక వాదులు ప్రజలు కోరుతున్నారు.



# దివ్యాంగుల, వయోవృద్దులు జిల్లా స్థాయి కమిటీ సమావేశం

**- పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, మే 23- ప్రభాతవార్త:**



దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం, వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. దివ్యాంగులైన చిన్నపిల్లలకు విద్య ముఖ్యమని, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్, స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి. స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు శ్రద్ధ వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపే విధంగా తమ చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఆర్.బి.కే.ఎస్. వాహనం ద్వారా చెక్ అప్స్, హోం విజిట్స్, ఎడ్యుకేషన్, భవిత స్కూల్స్ ద్వారా అలవెన్సులు, స్కాలర్షిప్లు మంజూరు చేస్తారని, వాటిని కచ్చితంగా అమలు చేసేటట్లు చూస్తామని, అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, బ్యాక్లాగ్ వేకెన్సీస్ నింపుటకు చర్యలు తీసుకుంటామని, యూ.డి.ఐ.డి. కార్డులు మంజూరు చేయుటకు , సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పనులు కల్పిస్తామని, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు నందు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా అంత్యోదయ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్లను నియమిస్తామని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. జిల్లా వయోవృద్ధుల కొరకు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా మరియు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని మండలాలలో ఆయుర్వేదిక్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, వయోవృద్ధులకు సహాయ సహాయ ఉపకరణములు కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ లు మరియు సంక్షేమ చట్టం ద్వారా వయో వృద్ధులకు రక్షణ కల్పిస్తామని, మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రాజ్ జిల్లా ఎస్పీ, , వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్, డి.అనసూర్య ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్.జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్ఓ, సిహెచ్ రాజేష్ మెప్మా పీడి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీ రామ్, జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఈ.ఇందిరా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, కే. సంజీవరావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డి మధు ఆర్డిఓ కొత్తగూడెం, డి. దామోదర్ రావు ఆర్డీవో భద్రాచలం, ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆర్ ఉపేందర్, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, సిడిపివోలు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అరికట్టడమే లక్ష్యం

**- రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలి**

**- టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లతో కలెక్టర్, ఎస్పీ సమీక్ష**

**కొత్తగూడెం, మే 23- ప్రభాతవార్త:**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే దిశలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులు సమక్షంలో టాస్క్‌ఫోర్స్ ధికారులకు, ఇన్‌పుట్ డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వ్యవసాయంలో డీలర్లు పాటించాల్సిన విధి విధానాలు, విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ చట్టం 1983, విత్తన రూల్స్ 1968, ఈసీ యాక్టు 1983, ఈపీ యాక్టు 1968, వివిధ చట్టాలను అనుసరించి విత్తనాల అమ్మకంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పాటించకూడదని అంశాలు మీద అవగాహన కల్పించడం జరిగింది. రైతులు విత్తనాలు తీసుకొని వారికి విధిగా బిల్లులు మీద సంతకం చేసి మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఇంటర్నల్ స్క్వాడ్, సంబంధిత మండల క్వాలిటీ ఇన్‌స్పెక్టర్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలు అధికారులను ఉద్దేశించి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, డీసీవో ఖుర్షీద్, డీఎంహెచ్‌వో కిషోర్, డీఏవో బాబురావులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**-ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**

**-భూ నిర్వాసితులతో సానుకూలంగా భూ సేకరణ జరిగేలా చూడాలి**

**-పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఆర్ అండ్ ఆర్ కమీషనర్**

ఖమ్మం, మే 23, ప్రభాత వార్త : ఖమ్మం జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. మున్నేరు నదిపై నిర్మిస్తు న్నరిటైనింగ్ వాల్, సీతారామ ఎత్తి పోతల పథకం, జాతీయ రహదారుల నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ నిర్వాసితులతో నేరుగా చర్చిస్తూ ఎటువంటి ఆందోళనలు జరగకుండా సానుకూల వాతావరణంలో భూసేకరణ ప్రక్రియ జరిగేలా చూడాలని



అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా యాతాలకుంట టన్నెల్, పాలేరు రిజర్వాయర్ లింక్, డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టేందుకు పకడ్బందీ కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. రైతులకు పరిహారం అందించే అంశంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, చట్ట ప్రకారం సంపూర్ణ పరిహారం రైతులకు అందేలా అధికారులు పనిచేయాలని, భూ సేకరణ అంశంలో మానవీయ కోణంలో అధికారులు వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఇర్రిగేషన్ అధికారులు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 2వ ర్యాంక్

**-పటిష్ఠమైన ప్రణాళికే విజయానికి నాంది**

**-డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ ,కొండా శ్రీధర్ రావు**

ఖమ్మం విద్యా విభాగం మే 23, ప్రభాత వార్త: జేఈఈ మెయిన్స్ బి ఆర్ కె, బి. ప్లానింగ్ ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తమ ఆధిక్యాన్ని చాటుకున్నారు. రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్స్ కార్తికేయ ఆల్ ఇండియా 2 వ, భవగ్న్య 829, బి.రాకేష్ 997, దివ్యతేజ 1163, ధ్రువ 1173, మణికుమార్ 1400, వేదాంశ్ 1500, శివాణి 1740, ధాన్య దీప్ 2170, భగవతి 2586, నిహారిక 3080, వీర వెంకట క్రిష్ణ ప్రసాద్ నాయక్ 3261, డి.గణేష్ 3496, ప్రవళిక 3663, సాయి సుమన 3690, ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు



ఆర్.వి. నాగేంద్ర కుమార్ , కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మెనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని అన్నారు. ఇంటర్ తో పాటే ఐ ఐ టి, వెయిట్, ఎఫ్ సెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం ద్వారా ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను ఆర్.వి. నాగేంద్ర కుమార్ , కొండా శ్రీధర్ రావు , ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కర్ రెడ్డి , అధ్యాపకులు అభినందించారు.

# పదోన్నతి పై వెళుతున్న సుజన్ బాబుకు ఘన సన్మానం

**గ్రేడ్ వన్ కార్యదర్శిగా పదోన్నతి పొందిన సుజన్ బాబు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిది: . ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు ద్వితీయ శ్రేణి కార్యదర్శి గా విధులు నిర్వహించిన వద్దిరాజు సుజన్ బాబు గ్రేడ్ 1 కార్యదర్శిగా పదోన్నతి పొందారు . ఆయన పదోన్నతిపై వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్షిడిపేట మంచిర్యాల జిల్లా కు వెళుతున్నారు . ఆయన ఇప్పటివరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ద్వితీయ శ్రేణి కార్యదర్శిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఎలగట్ల హనుమంతరావు, వైస్ చైర్మన్



తల్లాడ రమేష్, గ్రేడ్ వన్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి నా చేతుల మీదుగా వద్దిరాజు సుజన్ బాబును ఘనంగా సన్మానించారు. వారితో పాటుగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం ఏ హలీం సమక్షంలో సమస్త సిబ్బంది సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ అధికారులు తాము పనిచేసే చోట రైతులకు సాధ్యమైనంత వరకు మేలు చేయడం ద్వారా వారి మన్ననలు పొందాలని పేర్కొన్నారు. పదోన్నతి పొంది మంచి స్థానానికి ఎదగడం పట్ల తనకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సన్మానం పొందిన సుజన్ బాబు మాట్లాడుతూ తాను పనిచేసిన కాలంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన పై అధికారులకు మార్కెట్ పాలకమండలి కి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బందితోపాటు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిష్య అకాడమీలో ఉజ్వల భవిష్యత్తు

**ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం**

**సంస్థ డైరెక్టర్ బండి రామిరెడ్డి శ్రీలత**

ఖమ్మం విద్యా విభాగం,మే 23, ప్రభాత వార్త: భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ లో ఇంటర్మీడియట్ బైపిసి ఎంపీసీ తరగతులు ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ బండి రామిరెడ్డి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్ బైపీసీ లో 440 మార్కులకు గాను 436,430, 420, సెకండ్ ఇయర్ బైపిసి లో 1000 మార్కులకు గాను 991, 985, 984, 982, వంటి రాష్ట్రస్థాయి మార్కులను భవిష్య విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీలో ఐఐటి లేదా మెడికల్



సీటు సాధనకు ఖమ్మం నగరంలో లిమిటెడ్ సీట్లు కలిగిన విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సువిశాల వాతావరణం లో ఏసీ క్లాస్ రూమ్స్ లో అత్యున్నత శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థుల పాలిట ఒక వరంగా మారింద అని సంస్థ నిర్వాహకులు బండి రామిరెడ్డి తెలిపారు. జూన్ 6 2025 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో నీట్ లాంగ్ టర్మ్ తరగతు లు ప్రారంభించబడతాయని డైరెక్టర్ బండి శ్రీలత తెలిపారు. బాలికలకు ఆహ్లాదకర మైన వాతావరణంలో కట్టు జట్టమైన సెక్యూరిటీ కలిగిన బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తక్కువ సీట్లు కలిగిన తమ అకాడమీలో ముందస్తుగా చేరి తమ సీటును రిజర్వు చేసుకోవాలని, భవిష్య అకాడమీలో చేరిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.




## జెఇఇ మెయిన్ ఫలితాలలో కృష్ణవేణి విజయకేతనం

ఖమ్మం విద్యా విభాగం మే23, ప్రభాత వార్త:



శుక్రవారం ప్రకటించిన జెఇఇ మెయిన్ (బి.ఆర్క్ బి. ప్లానింగ్) ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జాతీయ కోర్సు జెఇఇ మెయిన్ (బి.ఆర్క్ బి. ప్లానింగ్) ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు పి.మణిచంద్ర సాయి 95, టి.తరుణ్ 242, శీరీ.సమద్ 369, ఎల్ .అభిజిత్ 676, డి.నిఖిల్ 681, టి.దినేష్ 830, జి.దివ్య 833, ఎస్ .ధనుష్ 1027, బి.చక్రవర్తి 1059, ఆర్ .గుప్త శ్రీ 1137, జె.జస్వంత్ 1202, జి.వినీత 1266, డి.మహేశ్వర్ 1308, కె.అభిషేక్ 1420, బి.రాహుల్ 1521, బి.రోహిత్ గని 1884, టి. గణేష్ 2189, టి.డిన్ని 2190, వి.సాత్విక 2230, డి.రాజేశ్వరి 2410, ఎన్. నేహిత 2583, పి.యశస్వి 2664, డి.సింధు 3081, జి.సాహిత్ 3259, కె.మహేష్ బాబు 3301, కె.మోనిక 3396, బి.శ్రీ సిరి 3406, పి.తేజ కుమార్ 3530, కె.వెంకటసాయి ని ఖిలేష్ 3542, డి.గీత శ్రీ 4617, ఎం. వైష్ణవి రెడ్డి 4847, శీరీ. నౌరీస్ 4925 కళాశాలకు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర్ రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ , ఏ ఓ నిరంజన్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25న గాన మాధురి



ఖమ్మం కల్చరల్ మే 23 ప్రభాతవార్త: ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ నెల 25న భక్త రామదాసు కళా క్షేత్రంలో తెలుగు , హిందీ మధుర గీతాల సినీ సంగీత గాన మాధురి ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఎస్ కె అంజాద్ పాషా తెలిపారు . ఈ కార్యక్రమానికి సాయి శ్రీ డెవలపర్స్ కన్స్ క్షన్ బాధ్యులు కమర్తపు శ్రీధర్ , ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ , కాంట్రాక్టర్ తిరుమల రావు లు ముఖ్య అతిధులుగా హాజరువుతున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమం లో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య ను తమ సంస్థ తరపున సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు . జీ.రవీందర్ వ్యాఖ్యతగా వ్యవహరించే ఈ కార్యక్రమం లో గాయని గాయకులు అంజాద్ పాషా , జనార్దన్ రావు , జాఫర్ , గణపతి రాజు , ప్రకాష్ , మాలతీ నాయుడు , కీర్తన , ఝాన్సీ తదితరులు తమ గానమాధురి తో అలరిస్తారని అన్నారు .

## సైబర్ నేరస్తుడు అరెస్టు కోర్టులో హాజరు రిమాండ్

క్రైమ్ ఖమ్మం మే 23 ప్రభాత వార్త : విశ్రాంత ఉద్యోగిని బెదిరించారు, మనీలాండరింగ్ కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు , విచారణ అనంతరం కోర్టులో హాజరపరిచారు, న్యాయమూర్తి రిమాండ్ తరలించారు, ఖమ్మం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి సిహెచ్ ఆర్వి ఫణిందర్ వివరాలను శుక్రవారం వెల్లడించారు . ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని టీచర్స్ కాలనీ కి చెందిన విశ్రాంత ఉద్యోగి నాగుల బ్రహ్మం ను ఫోన్లో మనీలాండరింగ్ పాల్పడ్డారు, ముంబై పోలీసులమని అరెస్టు చేస్తామని బెదిరించారు, వారిలో కర్ణాటకలోని హుబ్లీ ప్రాంతానికి చెందిన మహమ్మద్ జాఫర్ బెల్గాం (40) అకౌంట్ కు వెళ్లినట్లు గా గుర్తించారు, అతడని అరెస్ట్ చేసి ఖమ్మం కి ట్రాన్సిట్స్ పోరాట ద్వారా అదుపులో తీసుకున్నారు, సైబర్ క్రైమ్ నేరస్తుడు కేసును చేదించిన డీఎస్పీ ఫణిందర్,ను ఎస్సై రంజిత్ కుమార్ విజయ్ కుమార్ సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అభినందించారు

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది

**- బిఆర్ఎస్ అప్పుల తెలంగాణగా మార్చింది**

**- ఎమ్మెల్యే పాయం**



**పినపాక ప్రభాతవార్త, మే 23:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజాలకు న్యాయం జరుగుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం పినపాక లో గల రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పరదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్,గ్యాస్ సబ్సిడీ,రాష్టమంతటా ఉచిత బస్సు ప్రయాణం,కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ తబిఆర్ఎస్ పార్టీ పేద ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని,బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. వారి ఆగడాలకు బుద్ధిచెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎంచుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల భూ సమస్యలకు కారణం అయినా ధరణి రద్దు చేసి,భూ వివాదాలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత తీసుకువచ్చిందన్నారు. తెలంగాణలో భూ వివాదాలకు తావు లేదన్నారు. రేషన్ కార్డులు కూడా లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతూందన్నారు. నీళ్లు,నిధులు, నియామకాల పేరుతో పాలనలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మి దేళ్ల పాలించి మిగులు బడ్జెట్ ఉన్న రాష్టాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేసిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులకు జీలుగు విత్తనాలు సైతం 50 సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 'హస్తం' పార్టీలో దొంగలు పడ్డారు...

**- ఒక పార్టీకి కోవర్టుగా మారి పార్టీని భ్రష్టు పటిస్తున్నారు**

**- రాష్ట్ర పరిశీలకుల ఎదుట బట్టబయలైన లొల్లి**

**- అధిష్టానం వరకు చేరిన నాయకుల గొడవలు**

**- విలేఖరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసిన జేబీ శౌరి**



**కొత్తగూడెం, మే 23- ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న హస్తం పార్టీలో ఇన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న లొల్లి ఇప్పుడు బయటపడింది. కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారూ అంటూ నాయకులు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఇది ఎవరో చెప్తే విని చెప్పిన మాటలు కావడండోయ్... స్వయంగా ఆ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు చేయడం మరీ విడ్డూరంగా ఉందిన కదూ... ఇందుకు సంబంధించి నియోజకవర్గ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబీ శౌరీ ఆగ్రహం వ్యక్తం చేరశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భావజాలానికి సంబంధంలేని వ్యక్తులు కొంత మంది దొంగల మాదిరిగా చేరి చెదల మాదిరిగా ఒక రాజకీయ పార్టీకి కోవర్టుగా మారీ భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలబడటానికి కూడా సాహసించకుండా పార్టీని వీడి అప్పుడు అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాసిన వారంతా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మళ్లీ చొంగలు కార్చుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. అసలు ఒకసారి పార్టీని వీడి వెళ్లిపోయిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకోవద్దని మేం చెప్తున్నా అధిష్టానం మాత్రం అలాంటి వారిని చేర్చుకోవడం వల్లనే ఇప్పుడు ఇంత రాద్దాంతం జరుగుతోందన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 21వ తేదీన పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కొత్తగూడెంలో సమావేశం ఏర్పాటు చేస్తే కొద్దిమంది సంబంధం లేని వ్యక్తులు రసా,బసా సృష్టించాలనే దురుద్దేశంతో గొడవలు సృష్టించారని మండిపడ్డారు. అసలు ఎలాంటి గొడవలు కానీ, ఆందోళనలు కానీ చేయాల్సిన అవసరం లేకపోయినా కానీ కావాల్సుకొని ఇలా చేయడంతో వారి బుద్ధి బయట పడిందని అన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న పార్టీ నాయకత్వాన్ని దుయ్యబట్టారని క్రమశిక్షణ లేకుండా పార్టీ పరువు తీసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ విషయం అధిష్టానం దృష్టికి వెళ్లిందని, టిపిసిసి బాధ్యుడుగా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు..రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు పార్టీలో అలజడి సృష్టించిన వారిని ఉపేక్షించేది లేదని వెంటనే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ భావజాలం,సిద్ధాంతాలు అర్దం చేసుకునే వారు మాత్రమే పని చేస్తారని,పూటకో పార్టీ మారేవారు,ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన వ్యక్తి అనుచరులు,అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉండే బినామీ కాంట్రాక్టర్లు తమకు అవసరం లేదని తేల్చి చెప్పారు..ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అధికారం ఉన్నా లేకున్నా జెండా మోస్తూ ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీలో ఉంటూ వస్తున్న వారిని అధికారం కోసం ఆప్పటికప్పుడు వచ్చిన వారు అవమానిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు..కాంగ్రెస్ పార్టీ ఈదేశంలో ఉన్న పేదవారి పక్షాన నిలుస్తుందని,అదేవిధంగా లౌకికవాదం,మత,సామరస్యం పాటిస్తూనే అన్ని వర్గాల అభిమానంతో ముందుకు వెళుతుందని వివరించారు...తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీని భ్రష్టు పట్టించేలా ప్రయత్నిస్తున్న వారిని వెంటనే పార్టీ నుంచి తరిమివేయాలని, అలాంటి వారికి రాజకీయ బహిష్కరణ చేస్తే కానీ బుద్ధి రాదని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,బిక్షపతి,తెలకపల్లి లక్ష్మయ్య మైనార్టీ నాయకులు దావుద్,ఎస్సీ సెల్ నాయకులు ఎలకపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**- జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి..**

**కారేపల్లి మే 23 ప్రభాతవార్త :**

సింగరేణి మండల కేంద్రంలో కమ్మలగుంట ప్రాంతంలో జరిగే ఉపాధి హామీ పనుల ప్రదేశంలో వైరా లో జరగబోయే మెగా జాబ్ మేళాకు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పంచాయితీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులు మెగా జాబ్ మేళాకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సింగరేణి కాలరీస్ సహకారంతో ఏర్పాటు చేశారన్నారు. హైదరాబాద్ వెళ్లకుండానే 80 ప్రవేట్ సంస్థల సహకారంతో 5000 ఉద్యోగ అవకాశాలు వైరా లో ఈనెల 24వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి మండల పరిధిలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జాబ్ మేళాలో అర్హత సాధించాలని కోరారు. అర్హతలో భాగంగా సెవెంత్, టెన్త్ పాస్, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, పీజీ, ఫార్మసీ వంటి కోర్సులలో అర్హతను వినియోగించుకొని జాబ్ మేళాలో పాల్గొనాల్సిందిగా కోరారు. జాబ్ మేలకు సంబంధించి క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి నమోదు చేసుకుని సద్వినియోగం ఉందని తెలిపారు. సింగరేణి టౌన్, చీమలపాడు, మాదారం, భాగ్యనగర్ గ్రామాలలో బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ పంచాయతీ కార్యదర్శి నెహ్రు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, మే23 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టీయూసీ)తో శుక్రవారం స్ట్రక్చర్ సమావేశాన్ని స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్ హాలు నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియాలోని కార్మికుల సమస్యలపై ఏరియా ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో చర్చించారు. ఐఎన్టీయూసీ సంఘం ప్రతినిధులు ఈ సమావేశంలో యజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన పలు రకాల సమస్యలను ఆయా విభాగాల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఏరియా జీఎం ఆదేశించినట్లు డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.శ్యాంసుందర్, లక్ష్మీపతిగౌడ్, డి.వెంకటేశ్వర్లు, ఆర్.శ్రీనివాస్, శ్రీనివాసచారి, కె.వెంకట్రావు, డాక్టర్ శేషగిరిరావు, వెంకటరామారావు, ప్రాతినిధ్య సంఘం నాయకులు వి. కృష్ణంరాజు, ఎండీ.షాబుద్దీన్, ఎస్కే.అబ్దుల్‌రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ షెడ్లు ప్రారంభం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 23 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ ఎంసీ క్వార్టర్స్ నందు నూతనంగా నిర్మించిన వాహన పార్కింగ్ షెడ్లను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల సౌకర్యార్థం రూ.1.27 కోట్ల వ్యయంతో 35 బ్లాక్‌ల్లో ఎంసీ క్వార్టర్స్ నందు వాహనాల పార్కింగ్ షెడ్స్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి. శ్యామ్‌సుందర్, డి. వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాస్, కె. వెంకట్రావు, ఎస్. రమేష్, డి. వెంకటరామారావు, ఎల్. దయాకర్, మధుసూదన్, శోభన్‌బాబు, సింగు శ్రీనివాసరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రాంనర్సయ్య, వి. కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గౌస్ ఉద్దీన్ చేయూత



**కారేపల్లి మే 23 ప్రభాతవార్త :**

కారేపల్లి గ్రామానికి చెందిన గుర్రం వీరస్వామి కుటుంబానికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 50కేజీల బియ్యంతో పాటు 5000 రూపాయలను ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ ....మండల కేంద్రం కారేపల్లి పాత మాల బజార్ చెందిన గుర్రం వీరస్వామి మరణ వార్త చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని ఎల్లప్పుడు అండగా ఉంటామని గౌస్ ఉద్దీన్ అన్నారు ఆపదలో ఉన్నారు అ మాటలు నా చెవిలో వినపడగానే వారి ఇళ్లలో ముందుండే వ్యక్తి నేనేనని అన్నారు గ్రామాలలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. కారేపల్లి గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించానని ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమాలు నాయకు జుంకీలాల ఎండి కలియుల్లా ఖాన్ రామకృష్ణ సురేష్ రాకేష్ గుర్రం సుబ్బయ్య పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి: ఖాసీం

- ఆపరేషన్ కగార్‌ను ఉపసరించుకోవాలి..
- అనారోగ్యంతో ఉన్న సిపిఐ మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావును ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని ఖండిస్తున్నాం..
- భూమి, శ్రమ, దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిజ, నక్సలిజం ఉంటుంది



**కొణిజర్ల మే 23 ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఉన్న మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాలకేశవరావును హతమార్చటం సబబుకాదని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం శుక్రవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంబాల కేశవరావుపై జరిపిన బూటకపు ఎన్కౌంటర్ పై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని, ప్రభుత్వం చేస్తున్న భూటకపు హత్యలపై న్యాయవ్యవస్థ కలగజేసుకోకపోతే బాధితులకు న్యాయం ఎలా జరుగుతుందని, ఎన్కౌంటర్లు ప్రధాన కారణం దేశంలో ఉన్న పెద్ద పెద్ద కార్పొరేటర్ సంస్థలు విదేశీ సామ్రాజ్యవాదులకు మన దేశంలో ఉన్న అడవి గుట్టల్లో ఉన్న ఖనిజ సంపదను కట్టబెట్టడం కోసమే అడవులనే ఆశ్రయం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీ బిడ్డలను,వాళ్లకు అండగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులను అడవుల నుంచి ఖాళీ లేదా కాల్చి చంపడం లక్ష్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతున్న క్రమంలోనే మావోయిస్టు అగ్ర నాయకులుకేశవరావుతో పాటు మరొక 26 మంది నాయకులను నిర్ధాక్షిన్యంగా పట్టుకొని కాల్చి చంపారని. ఈ ఎన్కౌంటర్ తర్వాత దేశ హోం మంత్రి అమిత్ షా సంబరాలు చేసుకున్నారని నక్సలిజం నిర్మూలనల్లో ఇదో మైలురాయని అనడం అమిత్ షా ఎంత క్రూరుడో అర్ధమవుతుందని, దేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం,భూమికోసం జరిగిన నక్సల్బరి పోరాటం తరవాత ఇందిరాగాంధీ 1975లో ఎమర్జెన్సీ వారికి అనేక అణిచివేతల్ని కాల్చివేతలని అన్నిటిని విప్లవకార్లు ఎదిరించి పోరాడారని ప్రజల కోసం తమ ప్రాణాల్ని తృణప్రాయంగా ఇచ్చారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్కౌంటర్ల పేరుతో చేస్తున్న బెదిరింపులకి భయపడరని పేర్కొన్నారు. 2024 నుంచి 2025 నేటి వరకు మోడీ ప్రభుత్వం సుమారు18 మంది కేంద్ర కమిటీ సభ్యులను పొట్టన పెట్టుకుందని, 600 మంది మావోయిస్టు పార్టీ నాయకులను, ఆదివాసి గిరిజనులను పట్టుకొని కాల్చి చంపారని ఎన్కౌంటర్లు జరిగినప్పుడల్లా బిజెపి ప్రభుత్వంలో ఉన్న నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని, బిజెపి ప్రభుత్వానికి ఆత్మగౌరముంటే ఈ దేశ సర్వభౌమధికారాన్ని కాపాడాలని ఉంటే ఇతర దేశాల దాడులను గాని ఇతర దేశాల నుంచి వచ్చే టెర్రరిస్టులని ఎదుర్కోవటం లో తెగువ చూపాలేగాని మనదేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అడివిలో పుట్టి అడివిలోనే పెరిగే ఆదివాసుల హక్కుల కోసం హర్నిషలు పనిచేస్తున్న నాయకులను ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం సబబుకాదని పేర్కొన్నారు. ఆదివాసీ బిడ్డలు, మావోయిస్టులని అడవుల నుంచి ఏరి వేయడం కోసం 2023 కేంద్ర ప్రభుత్వంనుంచి అత్యాధునిక మైన మానవ రాహిత యుద్ధ డ్రోన్లను ఉపయోగిస్తున్నారని, సామ్రాజ్యవాదు దేశాల మధ్య యుద్ధాలకి ఉపయోగించే ఆయుధాలను మనదేశంలో మన అడవిలో మావోయిస్టుల పైన ఉపయోగిస్తున్నారని. మావోయిస్టు పార్టీ వాళ్లేమో కాలినడకన చెప్పులు లేకుండా తిండి, తిప్పలు, నీటి సౌకర్యం లేకుండా నడుస్తున్నట్లుగా మనకు అర్థమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఆదివాసులు మావోయిస్టులు పైన ఆధునిక ఆయుధాలతోటి దాడి చేస్తూ, కాల్చి చంపుతున్నదని, ఇతర దేశాల పైన టెర్రరిస్టుల పైన చేసినట్లుగా దాడులు మన దేశంలో ఉన్న ఆదివాసుల పైన మావోయిస్టుల పైన చేయడం, మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా అనేది ప్రభుత్వం ఆలోచించాలని,బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, భూటకపు ఎన్కౌంటర్లపై,ఆపరేషన్ కగార్ పై మేధావులు,ప్రజాస్వామిక వాదులు,విద్యావేత్తలు, ప్రజలు ఏకమై గలమెత్తి ఖండించాలని కోరినారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను అభినందించిన న్యాయమూర్తి శివ నాయక్



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ విజేతలను శుక్రవారం భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అభినందించారు. క్రీడాకారుడు డివి శంకర్రావు 73 సంవత్సరాల వయసులో గుండెకు బైపాస్ సర్జరీ అయినప్పటికీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో మార్చి నెలలో ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించడం జరిగించారు. ఏప్రిల్ నెలలో మేడ్చల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మళ్లీ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. మరో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి మామిడి భూమిక గతంలో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి ముంబైలో జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... తను కుడా ఒకప్పుడు కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించానని చెప్పి, తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు. అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టామని అన్నారు. కానీ డివి శంకర్రావుకు భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, సీనియర్ న్యాయవాది పామరాజు తిరుమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ( బాలురు) కిన్నెరసాని నందు ఆర్చరీ కోచ్, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (బాలికలు) కాచన పల్లి నందు కబడ్డీ కోచులుగా అవుట్సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయడానికి ఒక సంవత్సరం ఎన్ఎస్, ఎన్ఐఎస్ డిప్లొమా సంబంధిత క్రీడల నందు అర్హులైన అభ్యర్థిని, అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి మరియు అర్హత కలిగిన వారు పూర్తి చేసిన దరఖాస్తు ఫారం ను (రెజ్యూమె) తగు ధ్రువ పత్రములు జతపరిచి స్పోర్ట్స్ ఆఫీసర్ ఐటీడీఏ ప్రాంగణంలోని పి ఎమ్ ఆర్ సి కార్యాలయము నందు వ్యక్తిగతంగా సమర్పించగలరని లేదా డీటీడీవో. భద్రాద్రి. జీమెయిల్. కమ్‌కు ఈ మెయిల్ ద్వారా పంపించగలరని కోరుచూ, ఇట్టి దరఖాస్తులను ఈనెల 26వ తేదీ నుండి వచ్చే నెల జూన్ 03 తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడునని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం 9848988205, 9912362053 ఫోన్ నెంబర్లకు కార్యాలయం పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పొదెం


**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణానికి చెందిన కాపుల గోపి ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందగా ... విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కాపుల గోపి కుటుంబసభ్యులకు రూ.60వేలను శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పిసిసి చీఫ్, మంత్రి పొన్నం, పలువురు స్టేట్ చైర్మన్‌లను కలిసిన మనోహర్



**పెనుబల్లి, మే 23, ప్రభాతవార్త:** పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, లను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు శుక్రవారం మర్యాదపూర్వకం గా కలిశారు. పెనుబల్లి మండలం యడ్ల బంజరు గ్రామానికి చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు కొంతకాలం గా అనారోగ్యం తో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. గత వారం మనోహర్ నాయుడు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ లో పరామర్శించి ఆరోగ్యం కుదుటపడ్డాక గాంధీ భవన్ కు రావాల్సిందిగా తెలపగా శుక్రవారం గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ మీకు అండగా ఉంటుందని పిసిసి చీఫ్ తెలిపారని అన్నారు. అనంతరం మినిస్టర్ క్వార్టర్స్ లో ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ను, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ను, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ను, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనరెడ్డి ని కలుసుకుని వారిని సన్మానించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**కల్లూరు, మే 23, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం, కొర్లగూడెం గ్రామం లో, ఓబుల్ రావు బంజర, కల్లూరు పట్టణం డి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుక కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## నేడు ఎమ్మెల్యేచే ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణి

**తల్లాడ, మే 23, ప్రభాతవార్త** తల్లాడ మండలంలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్దిదారులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు తెలిపారు. ఆర్‌బి గార్డెన్‌లో జరిగే కార్యక్రమంలో లబ్దిదారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు హక్కు పత్రాలు

**దమ్మపేట రూరల్ ,మే 23 ప్రభాతవార్త :**



ఇందిరమ్మ గృహాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు గండుగులపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హక్కుపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ఆమె మేరకు ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందన్నారు. గండుగులపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇంటి కి అర్హత పొందిన లబ్ధిదారులకు హక్కు దారులకు శుక్రవారం పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ రామారావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణతోనే నాణ్యమైన విద్య సాధ్యం

**దమ్మపేట రూరల్, మే 23 ప్రభాతవార్త :**



ఉపాధ్యాయుల శిక్షణతోనే నాణ్యమైన విద్య సాధ్యమని జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ బి. శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణా కార్యక్రమన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో వస్తున్న బోధన విధానాల మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన పద్ధతులను అలవర్చుకోవాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి అమలవుతున్న ఏఐ బోధన గురించి తెలుసుకోవాలని ,ప్రాథమిక స్థాయి గణితంలో సిపిఎ పద్ధతిని అనుసరిస్తూ బోధన చేయవలసిందిగా తెలిపారు.పాఠశాలలో లైబ్రరీ పుస్తకాలను విరివిగా ఉపయోగించాలన్నారు.ఈ సంవత్సరం నుండి ఈవీఎస్ ను ,ఎఫ్ ఎల్ ఎన్, లో భాగం చేయవలసిందిగా తెలిపారు. విద్యార్థులకు ఎక్కువగా కృత్యాధార పద్ధతిలో బోధించాలన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ రోల్ మెంట్ పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే. లక్ష్మీ, ఎమ్మార్పీలు బి. రామకృష్ణ, కే. రవి, ప్రభాకర్, షారోని కుమారి, కే .సౌమ్య, కృష్ణ,రాంబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**దమ్మపేట మే 23 ప్రభాతవార్త**



బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శుక్రవారం దమ్మపేట మండలంలో పర్యటించి ఆఫ్ టైప్ పామాయిల్ మొక్కల బాధితుల పామాయిల్ తోటలను పరిశీలించారు. మండలంలో గండుగులపల్లి, జగ్గారం, పట్వారిగూడెం తో పాటు పలు గ్రామాల్లో పరిగటించిన ఆయన రైతుల నుంచి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఫెడ్ అధికారుల బాధ్యత రాహిత్యం తోనే సమస్య తీవ్ర రూపం దాల్చింది అన్నారు. పాలక పక్షాలు ఈ సమస్యకు బాధ్యత వహిస్తూ నష్ట పరిహారం చెల్లించాలన్నారు. 20152022 మధ్య రైతులకు పామాయిల్ మొక్కలు ఇచ్చిన తోటలను నిపుణలతో తనికీలు చేయించాలని డిమాండ్ చేసారు. అయన వెంట బీజేపీ నాయకులు మధుసూదన్ రావు, ఉడతనేని విశ్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో తిరంగా యాత్ర

**దమ్మపేట మే 23 ప్రభాతవార్త**




మండల కేంద్రం దమ్మపేట లో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి సెంటర్ నుండి శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి గుడి సెంటర్ వరకు శుక్రవారం తిరంగ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో ఐదుగురు సాయుధ ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేసి 26 మంది భారతీయ పౌరులను చంపడంతో, దేశవ్యాప్తంగా నలుమూలలా నిరసనలు, బంద్‌లు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి ప్రజలు ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ , చేశారు. ఈ క్రమంలో ఆపరేషన్ సింధూర్ పేరు తో ఈ నెల మే 7 వ తేదీన పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయడంలో భారతదేశం సాధించిన విజయాన్ని పురస్కరించుకుని, ఆపరేషన్ సింధూర్ ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించి, భారతదేశ సాయుధ దళాల ధైర్యాన్ని మరియు త్యాగాన్ని దేశవ్యాప్తంగా తెలియచేయాలని భారత సైన్యానికి సంఘీభావంగా ప్రతి ఒక్క భారతీయులలో దేశం మరియు సైనికుల పట్ల గౌరవాన్ని పెంచాలనే ప్రధానమైన ఉద్దేశ్యం తో భారత్ మాతా కీ జై, జై జవాన్, జై హింద్ అంటూ ప్రజలు తిరంగా యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## రిలయన్స్ ట్రెండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సత్కారం

**అశ్వారావుపేట రూరల్ మే 23 ప్రభాత వార్త**



10వతరగతిలో అధిక మార్కులు సాధించిన, విద్యార్థులను రియలెన్స్ ట్రెండ్స్ అధినేతలు శుక్రవారం వారి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. సిద్దాంతపు సాత్విక్ సాయికుమార్ , టి. సోమనాద్ అనే విద్యార్థులు 600 కి గాను 572 మార్కులు సాధించి సూర్యస్కూల్ టాపర్స్ గా నిలిచారు. అశ్వారావుపేట ట్రెండ్స్ బ్రాంచ్ మేనేజర్ రాజు ఈ విద్యార్థులను మెడల్, ప్రశంసాపత్రములతో సత్కరించి ట్రెండ్స్ గిఫ్ట్ కార్డును గిఫ్ట్ కూపన్లను అందించారు. ఉన్నత చదువులలో రాణించాలని ఆకాంక్షించారు. వివిధ పాఠశాల్లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను తమ సంస్థ ప్రశంసిస్తున్నట్లు మేనేజర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ట్రెండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముప్పిబండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**దమ్మపేట మే 23 ప్రభాతవార్త**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని ముప్పిబండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు శ్రీలత, డాక్టర్ కే నాగ అంజలి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షకి మట్టి నమూనా సేకరణను వివరించారు, అలాగే భూసార పరీక్ష ఆధారిత ఎరువులు యాజమాన్యాన్ని వివిధ పంటలో చేపట్టి నేల రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సాగు ఖర్చు తగ్గించుకోవాలని డాక్టర్ కె నాగాంజలి తెలియజేశారు. పామాయిల్ ఇతర ఉద్యాన వ్యవసాయ పంటలలో చీడపీడల, తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఇందులో భాగంగా జీవ నియంత్రణ కారకాలైనటువంటి ట్రైకోడెర్మా, సుడోమోనాస్ లను ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. ఈ జీవ నియంత్రణ కారకాలు భూమిలో ఉన్న హానికర సూక్ష్మజీవులని తొలగించి ప్రయోజకరమైన సూక్ష్మజీవులని పెంచుతాయని, ఈ విధంగా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని తద్వారా భవిష్యత్తులో అధిక దిగుబడులని సాధించవచ్చును డాక్టర్ పి శ్రీలత రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- కారేపల్లి ఎస్సై రాజారామ్**

**కారేపల్లి మే 23 ప్రభాతవార్త :**



జూన్ 16వ తేదీన ఖమ్మం కోర్టులో జరుగు నేషనల్ లోకల్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం అన్నారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ మీ మీద తెలిసిన వాళ్ల లేక బంధువుల మీద ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.రాజీ చేసుకునే ఇరు వర్గాలు నేటి నుండి జూన్ 14వ తేదీ వరకు సంబంధి త పోలీసు స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడును అన్నారు. యాక్సిడెంట్ కొట్టుకున్న చీటింగ్ చిట్ ఫండ్ భూమి తగాదాలు కు సంబంధించిన వివాహ బంధానికి సంబంధించిన చిన్నచిన్న దొంగతనం కేసులు మొదలైనవి. అదేవిధంగా. అక్రమ రవాణా(ఇసుక,మట్టి,కట్టెలు, మద్యం మరియు ఇతరములు) పేకాట లాక్ డౌన్ ట్రాఫిక్ సంబంధ కేసులు కుటుంబ సమస్యలు గుట్కా కేసులుఈ లోకదాలత్ లో రాజీ చేసుకోవచ్చున్నారు., కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరూ స్టేషను ను సంప్రదించాలి. ఉంటుందన్నారు.

# అన్నదాతల అభివృద్ధి సంక్షేమానికి ప్రజా పాలన ప్రభుత్వం పెద్దపీట

**- కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో సబ్సిడీపై రైతులకు విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- ముచ్చర్ల క్రాస్ రోడ్‌లో స్త్రీ టీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**





**కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:**

అన్నదాత ల అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రజా పాల న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు.శుక్రవారం కామేపల్లి మండలం కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో రైతులకు వరి,జీలుగు, జనుము విత్తనా లను సబ్సిడీపై పంపిణీ చేశారు.అనంత రం ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవ సాయ శాఖ సూచనలు, సలహాలు పా టించాలని కోరారు.రైతులు ప్రతి ఏడాది పంట మార్పిడి విధానం పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు.విత్త నాలను వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ఎంపిక చేసుకోవాలని సూచించారు.అంతకు ముందు ముచ్చర్ల క్రాస్ రోడ్ లో ఐకెపి ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపు ద్వారా మహిళ సంఘం సభ్యురా లు దారావత్ మహబూబి ఏర్పాటు చేసి న టీ స్టాల్ ప్రారంభించారు.అనంతరం పండితాపురం గ్రామంలో మోదుగు ఆ నందరావు రమణల కుమారుడు ప్రేమ్ కుమార్ జ్యోతి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన బావ్ సింగ్,మల్లేశ్వరి కుమార్తెలు సాహితి, దీక్షిత ల చెవులు కుట్టడం వే డుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, పిఎసిఎస్ కొండాయిగూడెం, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు డి.హనుమంతరావు పుచ్చకాయల వీరభద్రం, తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఏపిఎం కె.శ్యామ్ కుమార్,ఎస్సై బి.సాయి కుమార్, ఏవో బి.తారా దేవి, ఏఈఓ పి. వేదిత,సొసైటీ సీఈఓ దొడ్డ ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, షేక్ పత్తే హమ్మద్, మద్దినేని రమేష్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భానో త్ నరసింహ నాయక్, దేవండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీ ఎం.సరిరాం నాయక్, చల్లా మల్లయ్య, పి.ప్రసాద్, బి.నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య, బి.అనురాధ, డి.వేణు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, మే 23 ప్రభాతవార్త :**

పెళ్లిళ్లకు శుభకార్యాలకు ము హూర్తాలు బాగా ఉండటం వలన రాజకీయ నాయకులు కూడా తీరుబడి లేకుండా భగ భగ మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ఆహ్వానించి న వారి దగ్గరకు తప్పక వెళ్లవ లసిన వస్తుంది.ఈ క్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య,మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యా దవ్ పలు శుభకార్యాలలో శుక్రవారం పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవులను ఆశీర్వదిం చారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెం దిన మోదుగు ఆనందరావు రమణ ల కుమారుడు ప్రేమ్ కుమార్ జ్యోతి( చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన సూరేపల్లి నరసింహారావు లక్ష్మి పుత్రిక ) ల వివాహ కార్యక్రమంలో పా ల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించా రు.తదనంతరం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగి న ఆంగోత్ బావ్ సింగ్ మల్లీశ్వ రి ల కుమార్తెలు సాహితీ దీక్షిత ల కు చెవులు కుట్టించు వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఖమ్మం 7వడివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ నాగమణి ల మనవడు వేదాన్ష ( వెంకయ్య)కు జరిగిన అన్నప్రాసన వేడుకలో పాల్గొని, ఖమ్మం నగరం ఏడో డివిజన్ కు చెందిన చింతల ఉపేందర్ ఉమా ల పుత్రికలకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీ ర్వదించారు. ఖమ్మం నగరానికి చెందిన పసుమర్తి రామచంద్ర య్య సతీమణి కోటిరత్నం దశదిన కార్యక్రమాలలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.తదనంతరం పిఎసి ఎస్



కొండాయిగూడెం గ్రామం లో జరిగిన అధికారిక కార్యక్ర మాలకు కామేపల్లి పి ఎస్ ఎస్ అధ్యక్షులు,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం కొండా యిగూడెం పిఎసిఎస్ అధ్యక్షు లు ధనియాకుల హనుమంత రావు తో కలిసి హాజరైనారు. ఇంకా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, షేక్ ఫతే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సి రెడ్డి, బానోతు నరసింహ నాయక్,భూక్య నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య పొదిలి, భూ పతి మోదుగు రాము, వల్లపు నాగేశ్వరరావు, చిలకల నాగేశ్వ రరావు,ధరావత్ లాలు, దాసరి గురేష్, దారావత్ సురేష్,గుం డ్ల వెంకన్న,గుండ్ల చిరంజీవి, మంద రవి, కోటేశ్వరరావు, మోదుగు రమేష్, నీరుడు నరేష్,జక్కంపూడి ఉపేందర్, చల్ల మల్లయ్య, పాటి బండ్ల ప్రసాదు,సత్తి వెంకన్న, బండా రు ప్రభాకర్, బాదావత్ నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు..

**- ఏవో బాలాజీ..**

**- సత్వరమే ధాన్యం బస్తాలు మిల్లర్లకు తరలిస్తున్నాం..**



**కొణిజర్ల మే 23 ప్రభాతవార్త :**

వరి పంట పండించిన రైతులెవరు అధైర్యపడొద్దని, సత్వరమే ధాన్యం తరలింపును వేగవంతం చేస్తున్నామని స్థానిక కొనిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజీ అన్నారు. శుక్రవారం వార్తాపత్రికలో అన్నదాత కంట కన్నీరేనా అనే శీర్షికన వెలువడిన వార్త కథనానికి, వెంటనే స్పందించిన స్థానిక వ్యవసాయ అధికారి బాలాజీ, రైస్ మిల్లర్ల యాజమాన్యంతో మాట్లాడి దాన్యం తరలింపునకు వేగంగా చర్యలు తీసుకొని లారీలను కేటాయించి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులెవరూ అధైర్యపడొద్దని, సత్వరమే ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని, రైతులు సంయమనంతో సహకరించాలని కోరినారు. ధాన్యం బస్తాలు తరలించడానికి లారీలు కేటాయించడంతో సమస్య పరిష్కారమైదని సంతోషం వ్యక్తం చేస్తూ వ్యవసాయ అధికార యంత్రాంగానికి, వార్తాపత్రిక యాజమాన్యానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ల చేతికి మొబైల్స్, బైకులు ఇవ్వవద్దు

**- నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపవద్దు**

**- ఎస్సై రామారావు**



**వైరా,మే23,ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు మొబైల్స్ ఇవ్వద్దని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. ఈ సందర్భంగా పి.రామారావు మాట్లాడుతూ వాహనాలను తోలేటప్పుడు ఆ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా తోలవద్దని నెంబర్ ప్లేట్స్ లేకుండా రోడ్లపై వాహనాలు కనిపిస్తే కేసులు నమోదు చేస్తాం. ద్విచక్ర వాహనాలతో పెద్ద పెద్ద సైలెన్సర్ సౌండ్స్ చేసూనత నడపవద్దని,అలా నడిపే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి. మైనార్టీ తీరని పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వద్దని, అదేవిధంగా పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇచ్చి వారి భవిష్యత్తును పాడుచేయవద్దని సూచించారు. రోడ్లపై సెలెన్సర్ శబ్దాలు చేసుకుంటూ అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని, అలా అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఎరువులు, పురుగు మందుల దుకాణం ప్రారంభించిన సండ్ర

**తల్లాడ, మే 23, ప్రభాతవార్త**



కేశవాపురం మాజీ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్, కేశవాపురం విడిసి చైర్మన్ వనిగండ్ల మాధవరావు లచే మండల కేంద్రంలోని లూర్దు మాత కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక ట్రేడర్స్ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణంను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డెం వీరమెహన్‌రెడ్డి, దొడ్డా శ్రీను, జివీఆర్, వనిగండ్ల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, సాదం రమేష్, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, మన్నేపల్లి రామారావు, చుండూరు ప్రభాకర్, కట్టా నాగేశ్వరరావు, రావిలాల అప్పారావు, గడ్డం నాగేశ్వరరావు, పసుపులేటి రామకృష్ణ, వనిగండ్ల నరేష్, రంగిరెడ్డి రమేష్, చావా తిరుమలరావు, కట్టా కృష్ణమూర్తి, కట్టా శ్రీనివాసరావు, లింగయ్య, గోపయ్య, శ్రీను, వెంకటేశ్వరరావు, మిరియాల రాజశేఖర్, చావా రాజశేఖర్, ఆలస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధులు చేరాలా కృషిచేయండి

**- ఉపాధ్యాయులకు డిఇఓ పిలుపు**

**తల్లాడ, మే 23, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు గ్రామాల్లో అధికారులను, ప్రజాప్రతినిధుల సహకారంతో బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ వెల్లడించారు. తల్లాడలో గత ఐదు రోజుల నుండి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఆరంభం నుండి ఉపాధ్యాయులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. విద్యా శాఖ మనుగడ సాగించాలంటే ఉపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అవసరమైతే తల్లిదండ్రులతో కలిసి చేరేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించే బాధ్యతను కూడా ఉపాధ్యాయులే తీసుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో కూడా చర్చించి ఎన్‌రోల్‌మెంట్ పెరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర ప్రసాద్, ఏంఎన్ఓ నరసింహారావు పాల్గొన్నారు.

# వేణుకి యువ సేవా సమితి రూ.41 వేల ఆర్థిక సహాయం

## - ఎమ్మెల్యే చేతుల మీదుగా కుటుంబీకులకు చేయూత

**సత్తుపల్లి మే 23 (ప్రభాతవార్త) :**

సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోనే ఏంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన బాల్ద వేణు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వేణుకి యువ సేవా సమితి ముందుకు వచ్చి దాతల సహాయంతో రూ 41,010 సేకరించి సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు శుక్రవారంఅందించడం జరిగింది. మర్లపాడు గ్రామానికి చెందిన బాలవేణు ఎడమ కాలు ఎడమ చేయి పడిపోయి సర్జరీ కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో ఉంటే యువ సేవాసమితి మర్లపాడు ఇంచార్జ్ మందపాటి సాయి సంప్రదించి వారి ద్వారా దాతల సహకారంతో 41, 010 రూపాయలు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ యువసేవ సమితి యువకులు అనేక కార్యక్రమాలు నిర్వహించడం యువతకు స్ఫూర్తి, ప్రతి ఒక్కళ్ళు సమాజ సేవలో వచ్చినంత సహాయం చేస్తూ సంతోషంగా ఉంటూ మనతో ఉన్న



వారిని సంతోషంగా ఉంచాలని ఆపదలో ఉన్న వారికి సహాయంఅందించే వారే దేవుడనిభవిష్యత్తులో యువసేవ సమితి అనేక కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను అని ఆమెతెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు, యువసేన సమితి సత్తుపల్లి ఇంచార్జ్ తన్నీరు మురళి, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ్ ఖమ్మంపాటి రామకృష్ణ, యువసేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి వారి వివాహ వేడుకలకు హాజరైన మంత్రి తుమ్మల





**సత్తుపల్లి మే 23 (ప్రభాతవార్త) :**

సత్తుపల్లి పట్టణానికి చెందిన విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ఉమామహేశ్వరి దంపతుల కుమార్తె కావ్య, మహేషుల వివాహ వేడుక స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు పింగళి శామ్యూల్ తదితరులు ఉన్నారు.

వధూవరుల ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే... విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ఉమామహేశ్వరి, కుమార్తె కావ్య వధువు మహేష్ దంపతులను ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మహేష్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఎస్ కృష్ణారెడ్డి మాధురి మధు మల్లూర్ అంకారాజు ఏ కృష్ణారావు అద్దంకి అనీలు తదితరులు ఉన్నారు.

# వేంసూరు మండలంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

**వేంసూర్, మే 23, (ప్రభాతవార్త) :**

వేంసూరు మండలంలోని వేంసూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నిర్మాణం లో భాగంగా మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 618 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను, ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో, ఇందిరమ్మ ఇల్లుగృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలియజేసారు. దళిత నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ప్రజలందరూ తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఇందిరమ్మ ఇళ్ల



పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజారాం, ఎంఆర్ఓ, హౌసింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్దిదారులకు పూర్తిగా వివరించారు. వేంసూరు మండలంలో మొత్తం 618 ఇందిరమ్మ ఇళ్లు చేపడుతున్నామని, తెలంగాణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గ్రామీగా ఉందని, తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వెంకటప్పరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దంపతులు

**పెనుబల్లి, మే 23, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నఇందిరమ్మ నిర్మాణం లో భాగంగా పెనుబల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 599 + మంది పేద కుటుంబ లబ్ధిదారులకు శుక్రవారం పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం



పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో ఈరోజు ఇందిరమ్మ ఇల్లుగృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దళిత నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంపీడీఓ, తహసీల్దార్, హౌసింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్దిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్దిదారులకు పూర్తిగా వివరించారు. పెనుబల్లి మండలంలో మొత్తం 599 ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, పెనుబల్లి మండలం లో పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని వివరాలతో తెలియజేశారు.




# మామిళ్ళపల్లి కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సత్తుపల్లి మే 23 (ప్రభాతవార్త) :**



సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ మాజీ గ్రామ సర్పంచి స్వర్గీయ మామిళ్ళపల్లి కృష్ణయ్య ఇటీవల మృతి చెందారు. ఏ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కిష్టారం లోని మామిళ్ళపల్లి కృష్ణయ్య స్వగృహానికి శుక్రవారం వచ్చి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారులు హరిబాబు విజయబాబులను పరామర్శించి వారి కుటుంబానికి సండ్ర వెంకట వీరయ్య సానుభూతి తెలిపారు. వీరితోపాటు జవ్వాజి అప్పారావు, నరకుళ్ళ రాధాకృష్ణ, కొల్లపనేని ధనుంజయ్, కోడిమల అప్పారావు, మోరంపూడి కృష్ణ, పాలకుర్తి రాజు, మాచినేని నరేంద్ర, తదితరులున్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**కల్లూరు, మే 23, (ప్రభాతవార్త):**



కల్లూరు మునిసిపాలిటీ కి చెందిన విద్యార్థి గంపల ఉమాసాయి దీపక్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం సి ఎస్ సి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యాదాద్రి భువనగిరి నందు విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు బాగలేని కారణంగా కాలేజీ ఫీజు లు చెల్లించలేని పరిస్థితి లో స్ఫూర్తి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమం లను మీడియా, పేపర్ ద్వారా తెలుసుకొని స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరక రామారావు ను సంప్రదించగా వారి ఆర్థిక స్థితి గతులను పరిశీలించి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వ్యాల్ దృష్టికి తీసుకెళ్లగా స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో స్ఫూర్తి ఫౌండేషన్ బోర్డు మెంబర్ తేజస్విని, వావిలాల సమక్షంలో రూ.1,08,000 చెక్కు విద్యార్థి కి తల్లీ దండ్రి సమక్షంలో శుక్రవారం అందించారు. మా ఆర్థిక పరిస్థిని అర్థం చేసుకొని ఆపదకాలంలో ఆపన్న హస్తంలా మీ ఆర్థిక చేయూత కు జీవితాంతం ఋణపడి ఉంటామని, మేము సైతం సమాజానికి సేవ చేస్తామని.. హర్షం వ్యక్తం చేస్తూ స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు అభినందనలు తెలిపారు.

# దేవాలయం భూముల కౌలు వేలం ఆదాయం రూ.87,600 పెరిగింది

**-శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఈవో కే.శ్రీకాంత్**

**నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం నందు శుక్రవారం జరిగిన దేవాలయం భూముల కౌలు వేలంలో గత ఏడాది కంటే ఈ ఏడాది కౌలు ఆదాయం రూ.87,600లు అదనంగా పెరిగిందని ఆదేవాలయం కార్యనిర్వాహణాధికారి కే.శ్రీకాంత్ వెల్లడించారు. శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం భూములకు సంభందించి 11 బిట్లకు గాను 8 బిట్‌లకు కౌలు వేలం పాటలు నిర్వహించారు. ఇందులో 3 బిట్లు కౌలు వేలం వాయిదా పడింది. కాగా కౌలు వేలం నిర్వహించిన 8 బిట్‌లకు గాను రూ.8,79,100లు ఆదాయం వచ్చింది. ఇదే దేవాలయం భూముల కౌలు వేలంకు గాను గత ఏడాది రూ.7,91,500లు ఆదాయం వచ్చింది. అయితే, ప్రస్తుతం జరిగిన దేవాలయం భూముల కౌలు వేలంలో గత ఏడాది కంటే అదనంగా రూ.87,600లు ఆదాయం పెరిగింది. కాగా, వాయిదా వేసిన 3 బిట్‌ల దేవాలయం భూముల కౌలు వేలం ఈ నెల 28వ తేదీన



నిర్వహించనున్నట్లు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం కార్యనిర్వాహణాధికారి కే.శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్ కనమర్లపూడి రమేష్, సభ్యులు మోర మల్లయ్య, కైలాసపు కోటేశ్వరి, పి.సత్యం, అనంత సత్యనారాయణ, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఎస్పీ నాయకులు

**పాలేరు, మే 23 (ప్రభాత వార్త) :**

తిరుమలపాలెం మండలానికి నూతనంగా వచ్చిన మండల తహసిల్దార్ ని తిరుమలయపాలెం మండలం బిఎస్పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా బీఎస్పీ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ యాదవ్ మాట్లాడుతూ...మండలంలోని పరిష్కారం గానీ భూ వివాదాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటినీ త్వరితగతిన పరిష్కరించాలని, అలాగే నిరుపేదలు మండల కేంద్రానికి వచ్చి ఫిర్యాదును ఇచ్చే అవగాహన లేక ఉన్నారని అలాంటి వారికి గ్రామాలలోనే దరఖాస్తులు స్వీకరించి వారి



అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, తాహసిల్దార్ కి మనవి చేశారు. ఈ కార్యక్రమంలో పాలేర అసెంబ్లీ అధ్యక్షుడు మట్టే నాగేశ్వరరావు , నల్లగట్టు శంకర్, పల్లెల రాజేంద్రప్రసాద్, కొమ్ము పూలే తదితరులు పాల్గొని తాసిల్దారు కి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# నాయీ బ్రాహ్మణ సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- మండల అధ్యక్షునిగా గుంటి ప్రసాద్**

**- మండల ప్రధాన కార్యదర్శిగా రాచకొండ వెంకన్న**

**తిరుమలాయపాలెం, మే 23( ప్రభాతవార్త ) :**

తిరుమలాయపాలెం మండల నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని బీరోలు గ్రామంలో శుక్రవారం ఎన్నుకున్నారు. తిరుమలయపాలెం మండలం మాజీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఆలేటి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఆర్టిఏ డైరెక్టర్ గజ్జల వెంకన్న,ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు తూముల నాగభూషణం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నూతన మండల అధ్యక్షునిగా గుంటి ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శిగా రాచకొండ వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుంటి ప్రసాద్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు ఇప్పటికీ ఎంతో వెనుకబడి ఉన్నారని, రాజకీయంగా



ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పడు అందించేందుకు నాయి బ్రాహ్మణులు కలిసికట్టుగా ఉండాలన్నారు.నమ్మకంతో ఎన్నుకున్న నాయీ బ్రాహ్మణ సోదరులకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణం టౌన్ వైస్ ప్రెసిడెంట్ హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటప్పయ్య,గుంటి అంజయ్య, సురేష్ పాల్గొన్నారు.

# నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

**నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:**




నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నుశుక్రవారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, 5బ అమలు, హెచ్.ఆర్.ఎమ్.ఎస్, సీసిటివి, జనరల్ డైరీ రికార్డులను ఆయన తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ ఆవరణ లోని పరిసరాలను ఆయన పరిశీలించారు. అలాగే, పిటిషన్ ల విచారణలకు సంబంధించి సిబ్బందితో ఆయన



మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, పోలీస్ స్టేషన్ అవరణలో వున్న కేసులకు సంబంధించిన వాహనాలను ఆయన పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు, పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో ఆయన అడిగి తెలుసుకున్నారు. అంతేకా కసరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ

**నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:**

కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన సోమనబోయిన వెంకటేశ్వర్లు, రమాదేవి దంపతుల కుమారుడి వివాహ మహోత్సవంకు శుక్రవారం హాజరైన పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నూతన వధూవరులు వేణు, ఉదయశ్రీలను ఆశీర్వదించారు. అలాగే, మూటాపురం పెద్దతండా గ్రామంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి భాణోత్ శ్రీను, వసంత దంపతుల కుమార్తె వివాహ మహోత్సవంకు హాజరైన కందాళ ఉపేందరరెడ్డి నూతన వధూవరులు జాన్సీ, విజయ్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణు, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు షేక్.హుస్సేన్, కమదన ప్రవీణ్, అజయ్, పేరాల గాంధీ, సాగి రామారావు తదితరులు పాల్గొన్నారు.




# వేసవి సెలవులలోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు జరపాలి

**-టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు వెల్లడి**

**నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:**




వేసవి సెలవులలోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతంను పెంచాలనిటిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయిలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను ఉద్దేశించి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ఎంతో దోహదపడుతుందని ఆయన చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, డిఎస్సీ 2024 ద్వారా నియామకం అయినటువంటి ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. ట్రెజరరీ కార్యాలయాలలో పేరుకు పోయిన పెండింగ్ బిల్స్, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల బిల్స్ అన్నింటిని కూడా వెంటనే క్లియర్ చేసి ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ నెల 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట జీపు యాత్రలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్రి వెంకన్న, జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శి సురేష్, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షులు జే.జ్యోతి, ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, కార్యదర్శులు డి.అరుణ, కే.నాసరయ్య, జి.శ్రీనివాసరావు, టి.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసి చైర్మన్

**నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:**

రాజేశ్వరపురం గ్రామంకు చెందిన దూదిమెట్ల నాగయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు వివాహ మహోత్సవంకు శుక్రవారం హాజరైన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు నూతన వధూవరులు సతీష్, యమునలను ఆశీర్వదించారు. అలాగే, రాజారామ్‌పేట గ్రామంకు చెందిన బండ్ల సెల్వరాజు, తిరుపతమ్మ దంపతుల కుమార్తె వివాహ మహోత్సవంకు హాజరైన ఆయన నూతన వధూవరులు యామిని, నాగబాబులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రహదారి కబ్జా..?

**ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆక్రమించుకున్న ప్రబుద్ధుడు...**


**నేను దారి ఇచ్చేది లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్న దుస్థితి**

**పలుకుబడితో రైతులను నాన్న ఇబ్బందులు గురిచేస్తున్న వైనం...**

**మా భూములకు దారిప్పించాలంటూ రైతులు విజ్ఞప్తి...**

**పట్టించుకోని సంబంధిత అధికారులు ..**







**చింతకాని, ప్రభాతవార్త మే 23**

యాభై ఏళ్ల నుంచి ఉన్న ప్రభుత్వ డొంకలను (రహదారి) ఆక్రమించుకొని యమ దర్జాగా అనుభవిస్తూ... ఇది నా భూమి నేను దారి కింద మీకు ఇచ్చేది లేదంటూ రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తూ ..అలా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న ఓ ప్రబుద్ధుడిపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి మండల పరిధిలోని లచ్చగూడెం లో దాపరించింది ...

వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన కొందరు రైతులకు కోదుమూరు రెవెన్యూ పరిధిలో 334,335 సర్వే నెంబర్లలో ప్రభుత్వ డొంక రహదారి ఉన్నది.. ఇదే ప్రభుత్వ రహదారిని ఇదే లచ్చగూడెం గ్రామానికి చెందిన ఓ బడా నాయకుడు ఆక్రమించుకొని దానిలోని పండ్ల తోటలను వేయడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఆ బడ నాయకూడు అంతటి తో ఆగకుండా నా భూమిలో నుంచి నేను మీకు దారి ఇచ్చేది లేదు ..ఇది నా భూమి అంటూ ఉపాధి హామీ పథకంలో రహదారి పోస్తున్న కూలీలను అడ్డుకొని దారిపోయనియకుండా అడ్డుపడటం జరిగిందన్నారు.

మా పొలలకు పోయేందుకు ప్రభుత్వ దారి మాకు ఇప్పించాలని సంబంధిత బాధిత రైతులు అడుగుతుంటే మీకు రహదారి ఇచ్చేది లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరిస్తు ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు తెలిపారు ఆ దారిగుండా సుమారు 70 ఎకరాల సాగుభూమి ఉందని అనేక మంది రైతులు ఈ దారికుండనే వెళుతున్నారని వర్షాకాలంలో పండించిన పంట ఇంటికి రావాలంటే నాన ఆవస్తలు పడవలసిన దుస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా రైతులు గోడు ఆలకించి మా భూములకు పోయేందుకు ప్రభుత్వ రహదారిని ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటాం ...తాసిల్దార్ కూరపాటి అనంతరాజు..**

కొదుమూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 334,335 నెంబర్లలో ఉన్న ప్రభుత్వ రహదారిని ఓ బడా నాయకుడు ఆక్రమించుకున్నాడనే విషయంపై తాసిల్దార్ కూరపాటి అనంతరాజును "వార్తా" వివరణ కోరగా ఈ సర్వే నెంబర్లలో రెవెన్యూ నక్ష ప్రకారం పూర్తిస్థాయిలో విచారించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు..



## ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 23- ప్రభాతవార్త:**



ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని, వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని, పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన బిఆర్ఎస్

**ఏడు లక్షల కోట్లు రాష్ట్రానికి అప్పు...**

**ఏడాదికి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు**

**ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ. ఎమ్మెల్యే**



**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పేరుతో లక్షలాది రూపాయలు దోసుకున్నారు తప్ప అభివృద్ధి చేసింది శూన్యం అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాంరెడ్డి అన్నారు . సత్తుపల్లి మెట్ట ఆంజనేయస్వామి గుడి సమీపంలోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ, మండల స్థాయి, లోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మాట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి చేతుల మీదగా ఇళ్లపట్టాలను అంద చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ అధికారాన్ని అడ్డు పెట్టుకొని బిఆర్ఎస్ లక్షల రూపాయలు దోసుకొని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అప్పులను తీర్చుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు చొప్పున రాష్ట్రంలో ప్రతి యాట నాలుగున్నర లక్షలు ఇల్లు పేదవాళ్ళకే ఇవ్వటానికి బ్రోహత్తర్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీ అన్నారు. సన్న ధాన్యం బోనస్కు ప్రతి యాట 1200 కోట్ల రూపాయలు, రైతులకు రుణమాఫీ పేరు తో 60 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందనిఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ ఇచ్చేటప్పుడు లబ్ధిదారులకు ఎంత విస్తీర్ణంలో ఇల్లు కట్టాలో అన్నది స్పష్టంగా ఆ శాఖ అధికారులు వివరించాలని ఎంపీ అధికారులకు సూచించారు. గత 10 ఏళ్ల టిఆర్ఎస్ కాలంలో నియోజకవర్గంలో 150 గ్రామాల్లో కేవలం 2000 లోపు మాత్రమే ఇల్లు ఇచ్చారని అవి కూడా నాసిరకంతో నిర్మించారని నేడు నియోజకవర్గంలో ఏడాదికి 3500 ఇల్లు చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలనలో పేద వాడి సొంతింటి కల నెరవేర్చటం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. గతంలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పథకాలు నేడు ఇందిరమ్మ పాలనలో వాటి కావాల్సిన నిధులు మంజూరు చేయించి పథకాలు పూర్తి చేయిస్తున్నామని ఆన్నారు. పట్టణంలో 400 ఇల్లు, మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు 500 ఇల్లు చొప్పున మహిళల కు పట్టాలు ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామని ఆమె అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికిఅధికారుల సమక్షంలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు ఇస్తుంటే 10 ఏళ్లలో చెయ్యలేనిచేతగాని ప్రతిపక్షం లంచాలుతీసుకొని చేస్తుందని లేనిపోని విమర్శలు చేస్తుందని దమ్ముంటే నిరూపించమని వారికి ఎమ్మెల్యే సవాల్ విసిరారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో పేదలకు ఇల్లు ఇచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలనలో మరల పేదలకు ఇస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాడు ఎంపీ రఘురామిరెడ్డికి 60 వేలమెజార్టీ ఓట్లు నియోజకవర్గంలో అందించారని అలాగే నియోజకవర్గంలో స్థానిక సంస్థల్లో కూడా అదే విధంగా అందించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య తాసిల్దార్ పున్నం సత్యనారాయణ ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ కే నరసింహ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ వారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి చల్లగుల్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మినేని ప్రసాద్ పింగళి శామ్యూల్ నరుకుల్లాఅప్పారావు మానుకోట ప్రసాదు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.